జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 18 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 326 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం మాసం: జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:26 సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 8:34 చంద్రాస్తమయం: 9:48 తిథి: శుద్ధ చవితి రా. 12:02 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పునర్వసు సా. 4:37 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: వ్యాఘాతం రా. 10:59 వరకు, తదుపరి హర్షణం కరణం: వణిజ ఉ. 1:03 వరకు, తదుపరి భద్ర రా. 12:02 వరకు

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నాణ్యమైన విద్యతోనే భావి తరాలకు భవిష్యత్తు

### - రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

### - స్పీకర్ చేతుల మీదుగా వికారాబాద్‌లో శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభం











**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 17(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్బీ సోనీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ ను తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యతోనే భావితరాల భవిష్యత్తు వెలుగొందుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటైన ఈ విద్యాసంస్థ వికారాబాద్ ప్రాంత విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రారంభంతో ప్రాంతీయ విద్యా రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే టి. రాంమోహన్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ చింతాల సంగమేశ్వర్ గుప్తా, చైర్మన్ బిట్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ టి. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనీష్ చింతల, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఫాతిమా శబ్నం, ప్రిన్సిపాల్ ఎస్. అరుణ్ కుమార్, కోఆర్డినేటర్ పి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు చేయూత

### జీవనోపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

### ఉప్పల్ జోన్,జోనల్ కమిషనర్ రాధిక గుప్తా




**ఉప్పల్,జూన్ 17( ప్రజా జ్యోతి ):** ఉప్పల్ జోనల్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ) మహిళల జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 3 ఎన్ఈసీసీ (ఎన్ఈసీసీ) ఎగ్ కార్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శైలజ మరియు పీఓ-యూసీడీ తో కలిసి స్వయం సహాయక సంఘాలకు చెందిన ముగ్గురు మహిళలకు ఎన్ఈసీసీ ఎగ్ కార్టులను అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. ప్రభుత్వం మరియు వివిధ సంస్థల సహకారంతో అందిస్తున్న జీవనోపాధి అవకాశాలను వినియోగించుకొని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీ ఓ), వీఆర్‌పీలు (వి ఆర్ పి ), ఆర్‌పీలు (ఆర్ పి ), స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ప్రభుత్వ భరోసా

### ---మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, జూన్ 17,(ప్రజాజ్యోతి)** పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తూ వారికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా కల్పిస్తుందని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి కి చెందిన సింగిరెడ్డి సీతారాంరెడ్డి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండీ మంజూరు అయిన 60వేల రూపాయల చెక్కును మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ పక్క పేదలకు ఖరీదైన వైద్యం అందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని కొనియాడారు. సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. వైద్య రంగంలో అందుబాటులో ఉన్న సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. గత పాలకులు పేదల సంక్షేమాన్ని మరిచి అరాచక పాలన సాగించి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. రాష్ట్రం సంక్షోభంలో ఉన్నా కూడా పేదలకు సంక్షేమం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి జగన్నాథం, వెంకటేశం, పండరి, వినయ్ రెడ్డి, వీరేశం, గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఈవోను సన్మానించిన పీఈటీ పీడీల సంఘం

### పాఠశాల క్రీడలకు పూర్తిస్థాయిలో సహకారం అందించాలి

### రాష్ట్ర పిఈటి, పిడి ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్



**యాచారం, జూన్ 17 (ప్రజాజ్యోతి):** జిల్లా నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన డీఈవో వెంకటేశ్వర్లును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలసి సంఘం డైరీని అందజేసి ఘనంగా సన్మానించారు. పాఠశాలల్లో క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన మెరుగైన చర్యల్ని డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలల్లో క్రీడల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల క్రీడలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని, వ్యాయామ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ అన్ని సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ రామచంద్రుడు తదితరులు డీఈవోను కలిసి సన్మానించిన వారిలో ఉన్నారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో పౌర సేవలు అభివృద్ధి పనులను కమిషనర్ సమీక్ష సమావేశం

### - క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్టం చేయాలని ఆదేశించారు



**శేరిలింగంపల్లి,జూన్ 17 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, జోన్ వ్యాప్తంగా పౌర సేవలు, సమస్యల పరిష్కార యంత్రాంగాలు, మౌలిక సదుపాయాల పనులు, పారిశుధ్య నిర్వహణ,కొనసాగుతున్న అభివృద్ధి కార్యకలాపాల పురోగతిని అంచనా వేయడానికి జోనల్ కార్యాలయంలో శేరిలింగంపల్లి జోన్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా,క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్టం చేయాలని,ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలని కమిషనర్ అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది అందరినీ ఆదేశించారు. క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని,పరిష్కారం కాని ఫిర్యాదులను గుర్తించాలని,పౌరులు లేవనెత్తిన పౌర సమస్యలను పరిష్కరించడానికి సకాలంలో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ట్విట్టర్/ఎక్స్, మైజీహెచ్ఎంసీ, వాట్సాప్,ప్రజావాణి,ఇతర ఫిర్యాదుల పరిష్కార మార్గాలతో సహా వివిధ పౌర భాగస్వామ్య వేదికల ద్వారా అందిన ఫిర్యాదులను ప్రాధాన్యత ప్రాతిపదికన పరిష్కరించాలని కమిషనర్ నొక్కి చెప్పారు. నిరంతర పర్యవేక్షణ ద్వారా ఫిర్యాదులపై సకాలంలో స్పందన,సమర్థవంతమైన తదుపరి చర్యలు,తక్షణ పరిష్కారం ఉండేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించడం జరిగింది. మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను సమీక్షిస్తూ,జోన్ వ్యాప్తంగా ప్రజల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి మరియు - మిగతా 2లో

# రైతులకు మరింతగా సేవ చేస్తాం







-ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలతో వ్యాపారాలు స్తంభించిపోయాయి
-నూతన పాలకవర్గానికి ఘన సన్మానం
-ది గ్రీన్ అండ్ సీడ్స్ మార్చంట్ అభివృద్ధి కోసం కృషి చేస్తా
-త్వరలోనే అందుబాటులోకి నూతన గంజి మార్కెట్
-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు జూన్ 27 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లాలోని అతిపెద్ద గంజి మార్కెట్ గా గుర్తింపు పొందిన తాండూరు గంజి మార్కెట్ ను మరింతగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం నూతన అంగుళాలతో 30 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోతుం దని చెప్పారు. బుధవారం రోజు జరిగిన ది గ్రీన్ అండ్ సీడ్స్ మార్చంట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. తాండూర్ పట్టణంలోని చల్ల గార్డెన్లో ఏర్పాటుచేసిన గ్రీన్ అండ్ సీడ్స్ మార్చంట్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని అతిపెద్ద మార్కెట్ యార్డ్ గా గుర్తింపు పొందిన ది గ్రీన్ అండ్ సీడ్స్ అండ్ మార్చంట్ అసోసియేషన్ ఎంతో చరిత్ర కలిగినదని చెప్పారు. మార్కెట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేసేందుకు నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడు కద్గం వీరేందర్ మాట్లాడుతూ గంజి మార్కెట్లో వ్యాపారాలు పూర్తిగా స్తంభించిపోయాయని గుర్తు చేశారు. ఒకప్పుడు గంజి మార్కెట్ యార్డ్ కళకళలాడేదని ప్రస్తుతం ఇబ్బందులలో ఉందన్నారు. ఏది ఏమైనా రైతులకు ప్రభుత్వం ద్వారా మద్దతు ధరతో పాటు అన్ని రకాల సహాయ సహకారాలు ఉండడం సంతోషకరమన్నారు. మా పైన ఉంచిన బాధ్యతను నెరవేర్చడంతో పాటు రైతులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, పలువురు వ్యాపారులు రైతులు నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం






-రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ
-నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దు
-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
-తాండూరు డివిజన్ వ్యవసాయ అధికారి అరుణ

**తాండూరు జూన్ 17 ప్రజా జ్యోతి :-** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద తాండూరు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంది విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు అన్ని పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలన్న లక్ష్యంతో ఉచితంగా కంది విత్తనాలను అందించడం జరుగుతుందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు.రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను. ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం ద్వారా పప్పుధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం వల్ల దిగుబడులు పెరిగి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని తెలిపారు.ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. తాండూరు నియోజకవర్గం లోని రైతుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు బాగుంటేనే గ్రామం బాగుంటుందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నదాత సంతోషమే ప్రభుత్వ లక్ష్యం.. రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, తాండూరు ఏడీఏ అరుణ,మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి కొమురయ్య , రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రవంచలో ఇసుక రవాణాను అడ్డుకున్న స్థానిక ప్రజలు

-పోలీసులు,రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకున్న పట్టు వీడని గ్రామస్తులు
-చేసేదిలేక వెనుతిరిగిన వాహనాలు,అధికారులు





**తాండూరు జూన్ 17 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో పోలీసు ఉన్నత అధికారులు, రెవిన్యూ అధికారుల సమక్షంలో ఇసుక రవాణా చేసేందుకు వెళ్లిన అధికారులను మరోసారి అడ్డుకున్నారు ఆ గ్రామస్తులు. బుధవారం రోజు చంద్రవంచ గ్రామ సమీపంలోని కాగ్నా నది నుంచి ఇసుక తరలించేందుకు భారీ వాహనాలతో వెళ్లిన కాంట్రాక్టర్కు అధికారులు చుక్కలు చూపించారు. గ్రామస్తులు ఇసుక రవాణాను అడ్డుకోవడంతో సదరు కాంట్రాక్టర్ పోలీసులకు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న తాండూరు తహసిల్దార్ తార సింగ్, ఎస్సై వినోద్, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్కడికి చేరుకున్న గ్రామస్తులు వినిపించుకోలేదు. కోటపల్లి ప్రాజెక్టు కోసమని అక్రమంగా ఇసుక తరలించి అడ్డదారిన అమ్ముకున్నారని ఆందోళన చేయడంతో అధికారులు కూడా మిన్నకుండిపోయారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్య సమాధానంతో రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులు సరైన సమాధానం చెప్పలేని పరిస్థితి కనిపించింది. ఈ విషయంపై తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఇసుక రవాణా పై మరోసారి జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో చేసేది లేక కాళీ వాహనాలతో ఇసుక కాంట్రాక్టర్ అధికారులు వెనుతిరిగారు. అనంతరం పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మమ్ములను జైలుకు పంపిస్తామని హెచ్చరించిన ఎన్ని ఆటంకాలు ఎదురైనా గ్రామ శివారులోని నదిలో నుండి కంకేడ్ ఇసుక కూడా తరలించేందుకు ఒప్పుకోమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు యువకులు ఉన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న

-సర్పంచ్ యెస్ వెంకటేష్ మహరాజ్







**బషీరాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రములో వివిధ కారణాల వల్ల వివిధ వార్డులో నీటి సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి వారికి త్వరితగా పరిష్కరం చూపిస్తూ ముందుకు సాగుతున్న సర్పంచ్ యెస్ వెంకటేష్ మహరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న వార్డు ప్రజలు, ప్రతినిధులు, నూతనంగా నిర్మించిన 150కే వాటర్ హెడ్ ట్యాంక్ కి స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే సంబంధిత శాఖ కి ఆదేశాలు జారీ చేశారు అట్టి పనులను వెంకటేష్ మహరాజ్ పరిశీలించారు, డైరెక్ట్ పంపింగ్ వాటర్ బోర్ సంబంధించిన సమస్యలపై వార్డులో వెళ్లి పరిశీలించారు.ఒకటి ఒకటి గా అన్ని సమస్యలను తిరుస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ మునీర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి -షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**బషీరాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారం రైతు వేదిక నందు సాయంత్రం 3:30గం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడునని మండల తాసిల్దార్ సాహిదా బేగం ఒక ప్రకటన తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కూర్చున్నామని అన్నారు.

## చౌడాపూర్ మండల కేంద్రంలో ఎస్ఐఆర్పై అవగాహన కోసం 2కె రన్




**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** జూన్ 17 వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని భారత ఎన్నికల సంఘం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన నిమిత్తం చౌడాపూర్ మండల తహసీల్దార్ ఎంపీడీఓ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గజ్జల బండ వరకు 2కె రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీఓ సోమలింగం చౌడాపూర్ గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్,బీజేపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు,కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఎల్పటి ఆశోక్ కుమార్,చౌడాపూర్ మండల గ్రామ సర్పంచులు నరసింహ నాయక్ రవి తుకారం మధు రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఓటర్ల సవరణ కొరకు ప్రజలందరూ సహకరించాలని కోరారు ఓటు హక్కును రక్షించుకోవడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించవచ్చు అని ప్రజాస్వామ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు 2ఎ రన్ ను నిర్వహించి అవగాహన కల్పించడం ఎంతో మంచిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆయా పార్టీల నాయకులు మరియు విద్యార్థులు బి ఎల్ ఏ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు హక్కుపై అవగాహనకు 2కే రన్

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత







**మోమిన్పేట్ జూన్ 17 (ప్రజా జ్యోతి)** మోమిన్పేట్ మండలం లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు బుధవారం 2కే రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, యువత, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 2కే రన్ ద్వారా ఓటరు నమోదు, ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యతతో కూడిన హక్కు అని, ఎన్నికల ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం పెరిగితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునిరొద్దీన్, సీఐ జి. వెంకట్, ఎస్సై భరత్ భూషణ్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్, గిర్దావర్ గోవర్ధన్, మహేందర్ రెడ్డి నాయకులు శంకర్ యాదవ్, సురేందర్, సిరాజ్, మండల ప్రజలు, యువతతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజల్లో ఓటరు నమోదు ప్రక్రియపై చైతన్యం కల్పిస్తూ నిర్వహించిన ఈ 2కే రన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## నేడు టీబి నిర్ధారణ శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ మజీద్ ఖాన్



**బంట్వారం,జూన్ 17 (ప్రజాజ్యోతి):** బంట్వారం ప్రభుత్వ ఆసుపత్రిలో టీబి నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ మజీద్ ఖాన్ అన్నారు, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, మండల ప్రజలు తమ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలని అన్నారు.

# సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా





**అల్వాల్, జూన్ 17 ప్రజా జ్యోతి** అల్వాల్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను అల్వాల్ వెస్ట్ వెంకటపురం పరిధిలో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో కనాజిగూడ ఎక్స్ రోడ్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు మరింత సేవ చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. మాజీ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశారాణి, సంపత్, మోసిన్, ప్రభాకర్, శంకర్, దేవయ్య, విజయశేఖర్, రాము, మున్నా నాయక్, జేడీ నర్సింగ్, భిక్షపతి, వీరేష్, సదానంద్, రామకృష్ణ, ప్రకాష్ గౌడ్, రాజు, జనార్ధన్, మైవన్, జమ్‌ధర్, రాజేష్, మురళీ గౌడ్, తాజ్‌బాయి, సునీల్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తల సందడి మధ్య జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సర్వే

**విద్యా సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నామని వెల్లడి**



**మొయినాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి):** ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యా పరిస్థితులు, మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లేమి వంటి పలు సమస్యలను పరిశీలించారు. సర్వే అనంతరం ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో బయాలజీ, పీటీ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. బయాలజీ, పీటీ ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల ఇబ్బందులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా కల్పించాలని చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించాలంటే ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్వేలో గుర్తించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. విద్య హక్కు సాధన కోసం విద్యార్థుల తరఫున తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల నాయకులు వికాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం**

**లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు అందజేత**

**అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత**



**యాచారం, జూన్ 17 (ప్రజాజ్యోతి):** అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీశైలం అన్నారు. మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లికి చెందిన లిక్కి లక్ష్మమ్మ, మక్కపల్లి రవీందర్, బేత బౌరమ్మ అనారోగ్యంతో ఉంటూ మెరుగైన వైద్య చికిత్స, ఆరోగ్యం కోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో లిక్కి లక్ష్మమ్మకు రూ. 36 వేలు, మక్కపల్లి రవీందర్ కు 25 వేలు, బేత బౌరమ్మకు రూ. 18 వేలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కులను శ్రీశైలం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల సంపత్, ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు భారం కావొద్దన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనారోగ్య బాధితులంతా ఆరోగ్యంతో ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ కొండంత భరోసా ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# అల్వాల్ లో శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

**మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**




**అల్వాల్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** అల్వాల్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆయురారోగ్యాలు, ప్రజాసేవ మరింత విస్తరించాలని ప్రార్థించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా సేవా కార్యక్రమాలు చేపట్టారు. తర్వాత స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నందికంటి శ్రీధర్, మెమూరి శ్రీధర్ గౌడ్, లడ్డు రెడ్డి, శరణ్ గిరి, ఆరిఫ్, రేమత్ ఖాన్, లోకేష్, వీణ, సరిత, వర్ష, పులి రాజేందర్, సాజిత్, అరుణ్, మహేష్, సాయి, మార్షల్, సూర్య ప్రకాశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యంగా ఉండి మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్‌గా ముద్దం మల్లికార్జున్ యాదవ్

**. మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్‌కు ఘన సన్మానం**



**బోయిన్‌పల్లి, జూన్ 17.(ప్రజా జ్యోతి) :** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్‌గా నియమితులైన ముద్దం మల్లికార్జున్ యాదవ్‌ను, ఆయన తండ్రి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ శ్రీ ముద్దం నర్సింహ యాదవ్‌ను అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా పవర్ లిఫ్టింగ్ క్రీడాభివృద్ధికి వారి కుటుంబం అందిస్తున్న సహకారాన్ని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. చీఫ్ అడ్వైజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముద్దం మల్లికార్జున్ యాదవ్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, క్రీడాకారులకు మరిన్ని అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులను ముద్దం నర్సింహ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ యాదవ్, అసోసియేషన్ అధ్యక్షుడు రవి సింగ్ బిడ్లన్, ప్రధాన కార్యదర్శి అనిల్ యాదవ్, కోశాధికారి శేషు యాదవ్, ఉపాధ్యక్షులు రవి కుమార్, అరుణ్ యాదవ్, విక్రమ్ యాదవ్, శబరీష్ యాదవ్, వేద అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రమణపురంలో రూ.1.50 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**ముఖ్య అతిథిగా మందముల పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,జూన్,17( ప్రజా జ్యోతి )** రామంతాపూర్ శ్రీ రమణపురం కాలనీల్లో రూ.1 కోటి 50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బుధవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.పనుల వివరాలు: రూ. 98 లక్షలతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం రూ. 52 లక్షలత సీసీ రోడ్ల నిర్మాణం ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులు కోరిన వెంటనే సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయిస్తామని మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. ఉప్పల్ ప్రజల కష్టం తీర్చడమే మా లక్ష్యం.” “వర్షాకాలంలో నీరు నిలవకుండా డ్రైనేజీ, గుంతలు లేని రోడ్ల కోసమే ఈ నిధులు.”ఇది ఇందిరమ్మ రాజ్యం,ఇది ప్రజా పాలన” అని అన్నారు.నాణ్యత లో రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు,ఈ కార్యక్రమంలో రాఘవేందర్,రాములు, లక్ష్మారెడ్డి లుకాస్,పూస శ్రీనివాస్ లుధు రెడ్డి,బొల్లి రాజు, సోమశేఖర్, అప్ప శాస్త్రి, లింగస్వామి, ఆనంద్, సంతోష్,కృష్ణ,శ్రావణ్, చర్చికాలనీ జానీ,సుధాకర్, వినోద్,డేవిడ్,ప్రవీణ్,బాలలక్ష్మి, పద్మజ, కృష్ణవేణి,సరస్వతి, ఇందిర, ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,సందీప్, భాస్కర్, హలీం, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు

**సీఎం అల్పాహార పథకం ప్రారంభం**

**సర్పంచ్ భారతి శ్రీనివాసరెడ్డి.. ఉప సర్పంచ్ రవికుమార్**



**బషీరాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో బుధవారం సీఎం అల్పార పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ రవికుమార్ పాల్గొని విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే ముద్దు-ప్రైవేట్ పాఠశాలలు వద్దు, సీఎం అల్పాహారం పేద విద్యార్థులకు ఎంతో ముద్దు అనే నినాదంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు పలు సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. సీఎం అల్పాహార పథకం పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా వారి ఆరోగ్యాన్ని విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఖాదిర్ భాష, రవీందర్ వెంకటేశం శ్రీనివాస్, వార్డ్ మెంబర్స్ నరేష్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తండ్రి విఠల్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు



**యాలాల్ జూన్ 17 ప్రజా జ్యోతి** యాలాల, మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం సమీపంలో పగిడిపల్లి గ్రామానికి చెందిన అప్తగిరి పెద్ద సాయిలు కుమార్తె వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,యాలాల సహకార సంఘం వైస్ చైర్మన్ వడ్డె రాములు,మాల్ రెడ్డి వెంకట్ రెడ్డి రాఘవపూర్ వెంకటయ్య,శేఖర్ రెడ్డి,కృష్ణ కుమార్,దౌలాపూర్ శ్రీనివాస్ యాదవ్,దేవేందర్ గౌడ్,ప్రకాష్ గౌడ్, కొండి రాములు,కోట అంజిలప్ప,లక్సమప్ప గ్రామస్తులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చిగురాల్‌పల్లి గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. యువ రైతు దుర్మరణం



**పరిగి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** పరిగి మండల పరిధిలోని మిట్టకొడూర్ రోడ్డుపై చిగురాల్‌పల్లి గేట్ సమీపంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువ రైతు మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ధారూర్ మండలం మోమిన్‌కలాన్ గ్రామానికి చెందిన ఎం.డి. జావీద్ పాషా (30) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో పంట పొలాలకు అవసరమైన ఎరువులు, మందులు తీసుకురావడానికి తన మోటార్‌సైకిల్ పై పరిగి వైపు బయలుదేరాడు. అనంతరం ఉదయం 11:40 గంటల ప్రాంతంలో చిగురాల్‌పల్లి గేట్ సమీపంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందింది. మృతుడి తండ్రి ఎం.డి. జాఫర్ మియా తెలిపిన వివరాల మేరకు, పరిగి వైపు వెళ్తున్న తన కుమారుడి మోటార్‌సైకిల్‌ను వెనుక నుంచి వచ్చిన టిప్పర్ డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ఢీకొట్టాడని ఆరోపించారు. ప్రమాదంలో జావీద్ పాషా రోడ్డుపై పడిపోగా, టిప్పర్ ముందు చక్రాలు అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ కొనసాగుతోంది.

# ఘనంగా నూతన ఎస్ఐకి ఎమ్మార్పీఎస్ కమిటీ సన్మానం

**చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులపల్లి మొగులయ్య**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూన్ 17 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ మొగుళ్లపల్లి మొగులయ్య ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల కొన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన నవపేట్ పోలిస్టేషన్ కీ నూతనంగ సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎస్సై నరేందర్ కు శాలువాతో సత్కరించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటల చెన్నయ్య, మల్కాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోవర్ధన్,కన్మన్ కాల్వ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు మొగులయ్య,లింగం, మరియు కొత్తపల్లి జోగు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# మెజాన్ సంస్థ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం





- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

-గ్రంధాలయ సంస్థ చేర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**షాబాద్ జూన్ 17(ప్రజాజ్యోతి ):** అమెజాన్ సంస్థ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల కళాశాలలో రూ. 82లక్షలతో పునరుద్ధరణ, నూతన తరగతి గదులను అమెజాన్ సంస్థ వారి సహకారంతో నిర్మించిన భవనను రంగారెడ్డి జిల్లా గ్రంథలాయ సంస్థ చైర్మన్ మధుసూధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అశోక్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్. అమెజాన్ సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అందరికీ అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాబాద్ మండల అభివృద్ధికి అమెజాన్ సంస్థ వారు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అమెజాన్ సంస్థ ముఖ్యంగా విద్య, వైద్యంపై ఎక్కువగా పోకస్ చేస్తుండడం అభినందనీయమన్నారు. అదే విధంగా షాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి పనులను చేసి విద్యార్థులకు, రోగులకు అనేక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిన్నట్లు గుర్తు చేశారు. అదే విధంగా చెరువులను కూడా పునరుద్ధరించిందన్నారు. ముఖ్యంగా మండలంలోని గ్రామాల్లోకి వెళ్లి అక్కడ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తుందన్నారు. అదే విధంగా షాబాద్ మండలంకు అమెజాన్ సంస్థ డేటా సెంటర్ రావడంతోనే ఇదంతసాధ్యం అవుతుందన్నారు. మన షాబాద్ మండలం పేరు ప్రపంచ వ్యాప్తంగా వినిపించేలా చేస్తుందన్నారు. అదే విధంగా నవబ్పేట్ మండలంకు కూడా వచ్చి అభివృద్ధి చేసేవిధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. అమెజాన్ సంస్థ సీఎస్ఆర్ కింద ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. షాబాద్ మండలంలోని అన్ని గ్రామాలల్లోని ప్రభుత్వ పాఠశాలలోగాని, చెరువుల దానరుద్ధరణ గాని చేయాలన్నారు. అమెజాన్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... తమకు లోకల్ గా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకారిస్తే తము ఇంకా అనేక పనులను చేస్తామన్నారు. అదే విధంగా ప్రస్తుతం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం, ప్రజలు ఎంతో సహకారంను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ డైరెక్టర్ కామెరోన్, అనురాగ్ కిల్లాని, అమెజాన్ సంస్థ ప్రతినిధులు, ఎంపీడీఓ అపర్ణ, ఎంఇఓ లక్ష్మణ్. ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెలెక్ట్ కార్స్ చందానగర్‌లో నూతన తరం టాటా టియాగో ఢ టియాగో ఈవీ ఘన ఆవిష్కరణ

హైదరాబాద్, జూన్ 17, 2026: సెలెక్ట్ కార్స్ చందానగర్ బ్రాంచ్‌లో నూతన తరం టాటా టియాగో మరియు టాటా టియాగో ఈవీ వాహనాల ఘన ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వినియోగదారులు, ఆటోమొబైల్ అభిమానులు, బ్యాంకింగ్ మరియు ఆటోమోటివ్ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ దేవరకొండ రమేష్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ -- రిటైల్ లోన్స్, హైదరాబాద్ రీజియన్, విచ్చేసి వాహనాలను ఆవిష్కరించారు. అలాగే శ్రీ సుధీర్, టాటా మోటార్స్ టెరిటరీ మేనేజర్, ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన తరం టాటా టియాగో మరియు టియాగో ఈవీ మోడళ్లను అధికారికంగా ఆవిష్కరించారు. అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు మరియు ప్రీమియం ఫీచర్లను ఎంట్రీ-లెవల్ హ్యాచ్‌బ్యాక్ విభాగంలో అందుబాటులోకి తీసుకురావడంలో టాటా మోటార్స్ మరో ముందడుగు వేసిందని అతిథులు అభినందించారు.




**నూతన టాటా టియాగో ఢ టియాగో ఈవీ ముఖ్య విశేషాలు:**

సెగ్మెంట్‌లోనే తొలిసారిగా 360-డిగ్రీ కెమెరా వ్యవస్థ, మెరుగైన భద్రత మరియు సౌలభ్యం కోసం.

10.25 అంగుళాల హెచ్‌డీ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే మరియు ఆండ్రాయిడ్ ఆటో సపోర్ట్‌తో.

కొత్త ఫ్లోటింగ్ డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ అన్ని వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది.

పూర్తిగా కొత్త డ్యాష్‌బోర్డ్ డిజైన్ ప్రీమియం ఫ్యాబ్రిక్ ఫినిష్‌తో.

పునర్నిర్మిత సీట్లు, మెరుగైన థై సపోర్ట్ మరియు కుషనింగ్‌తో మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవం.

రెండు వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ ప్యాడ్లు.

రియర్ ఏసీ వెంట్స్‌తో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్.

ముందు మరియు వెనుక భాగాల్లో టైప్-సీ ఫాస్ట్ ఛార్జింగ్ పోర్టులు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు, ప్రీమియం వాహనాల్లో మాత్రమే కనిపించే అత్యాధునిక ఫీచర్లను ఇప్పుడు హ్యాచ్‌బ్యాక్ విభాగంలో అందుబాటులోకి తీసుకురావడం టాటా మోటార్స్ విశేష విజయమని పేర్కొన్నారు.

సెలెక్ట్ కార్స్ చందానగర్‌లో జరిగిన ఈ ఘన ఆవిష్కరణ కార్యక్రమం టాటా మోటార్స్ ప్రయాణికుల వాహనాల విభాగంలో పెరుగుతున్న ఆదరణను ప్రతిబింబించింది. ముఖ్యంగా టియాగో ఈవీ ద్వారా స్థిరమైన మరియు పర్యావరణ హిత మొబిలిటీ దిశగా టాటా మోటార్స్ చేస్తున్న కృషిని అతిథులు కొనియాడారు. కార్యక్రమం అనంతరం సందర్శకులకు వాహనాల ప్రత్యక్ష ప్రదర్శన, ప్రత్యేక వివరాల వివరణ మరియు టెస్ట్ డ్రైవ్ అవకాశాలు కల్పించగా, నూతన తరం టాటా టియాగో మరియు టియాగో ఈవీకి విశేష స్పందన లభించింది...

## మెట్రో కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం

హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన చేపట్టే క్రమంలో కొన్ని పాత నిర్మాణాలకు మార్పులు చేర్పులు చేయడం అనివార్యమవుతోంది. హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో అత్యంత రద్దీగా ఉండే ఉప్పల్ జంక్షన్‌లో పాదచారుల భద్రత కోసం నిర్మించిన ప్రతిష్టాత్మక ఉప్పల్ స్కైవాక్‌కు ఇప్పుడు కొత్త ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో గండం ఎదురైంది. కారిడార్‌కు సంబంధించిన భారీ పిల్లర్ల నిర్మాణానికి స్కైవాక్ అడ్డుగా మారడంతో.. దాన్ని ఒక వైపు తాత్కాలికంగా ముక్కలుగా తొలగించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ అధికారులు సిద్ధమవుతున్నారు. గతంలో ఉప్పల్ క్రాస్‌రోడ్డు దాటాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేది. దీనికి పరిష్కారంగా 2020లో రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో 660 మీటర్ల పొడవు, 34 మీటర్ల వెడల్పుతో 8 లిఫ్టులు, 4 ఎస్కలేటర్లు, 6 మెట్ల మార్గాలతో ఈ స్కైవాక్ పనులు ప్రారంభించి 2023లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. భూమి నుంచి 6 మీటర్ల క్లియరెన్స్ ఉండే ఈ స్కైవాక్ పాదచారులకు ఎంతో సౌకర్యంగా మారింది. అయితే, తాజాగా ఉప్పల్ రింగురోడ్డు మీదుగా నిర్మిస్తున్న కొత్త ఎలివేటెడ్ కారిడార్ ఈ స్కైవాక్‌తో పాటు దానిపై నుంచి వెళ్లే మెట్రో రైలు లైన్‌ను కూడా దాటాల్సి ఉంది. అందువల్ల ఈ కారిడార్‌ను భూమి నుంచి గరిష్ఠంగా 23 మీటర్ల ఎత్తులో నిర్మించేలా డిజైన్ చేశారుఇంత భారీ ఎత్తున ఉండే ఫ్లై ఓవర్‌ను మోయడానికి ఉప్పల్ జంక్షన్ వద్ద భారీ పిల్లర్లను నిర్మించాల్సి వస్తోంది. ఈ క్రమంలో వరంగల్ జాతీయ రహదారి వైపు వెళ్లే స్కైవాక్ పిల్లర్ నంబర్ 23 ఏ నుంచి 24 వరకు ఉన్న దాదాపు 17 మీటర్ల మేర స్కైవాక్ భాగాన్ని తక్షణమే తొలగించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.

## జూలై 19 నుంచి బోనాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండగ కు అంతా సిద్ధం అయింది. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన ఈ ఆషాఢ మాస బోనాల జాతరకు సంబంధించిన తేదీలను ఉత్సవ కమిటీ ప్రతినిధులు తాజాగా వెల్లడించారు. ఈ ఏడాది ఆషాఢమాస బోనాలు.. జూలై 19వ తేదీన గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ఈ ఉత్సవాలు అధికారికంగా మొదలు కానున్నాయి. దాదాపు నెల రోజుల పాటు హైదరాబాద్ నగరం మొత్తం జరగనున్న ఈ బోనాల పండగ.. ఆగస్ట్ 10వ తేదీ వరకు అంగరంగ వైభవంగా కొనసాగుతాయని తెలిపారు.ఆషాఢ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని జూలై 19వ తేదీన చారిత్రక గోల్కొండ కోటలో జగదాంబ అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, తొలి బోనం సమర్పించనున్నారు. ఇక అదే రోజున హైదరాబాద్ నగరంలోని పలు ప్రధాన ఆలయాల్లో ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. అప్పటి నుంచి ప్రతీ ఆదివారం, గురువారాల్లో అమ్మవారికి నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు, బోనాలు సమర్పించనున్నారు.

## రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూన్ 17(ప్రజాజ్యోతి):** రామంతపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సంప్రదాయ భారతీయ వస్త్ర సంస్కృతిని ప్రతిబింబించే రామ్‌రాజ్ కాటన్ సంస్థ ప్రజల ఆదరణతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందని పేర్కొన్నారు. నాణ్యమైన వస్త్రాలను వినియోగదారులకు అందిస్తూ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. షోరూమ్ నిర్వాహకులు ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికి, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఈ-పెట్టి కేసులను కోర్టు లో హాజరు



**ఉప్పల్,జూన్17,(ప్రజా జ్యోతి)** బుధవారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశం లో మద్యం సేవించడం, పబ్లిక్ న్యూసెన్స్, ఆకతాయి చేష్టలు, ట్రాఫిక్ ఉల్లంఘన, గొడవలకి దిగడం,చిన్న చిన్న గొడవలలో పోలీస్ స్టేషన్ నందు నమోదు చేసిన (ఈ -పెట్టీ కేసు)లు కోర్ట్ లో ప్రవేశపెట్టి వారిచేత ఫైన్ లు కట్టించడం జరిగింది, కొంత మందికి మేజిస్ట్రేట్ స్వచ్ఛ భారత్ కింద శిక్షలు వేయడం జరిగింది. పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఉప్పల్ ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి చిన్న చిన్న కారణాలతో గొడవ పడి భవిష్యత్తు లో ఇబ్బందులు పడవద్దు అని అన్నారు.

## ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ న ప్రారంభించిన కసిరెడ్డి భాస్కర్ రెడ్డి





**శేరిలింగంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** విద్యను వ్యాపారంగా కాకుండా బాధ్యతగా భావించాలని,నేటి విద్యా వ్యవస్థను కార్పొరేట్ యాజమాన్యం డామినేట్ చేస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు,జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు. ప్రేంనగర్, హఫీజ్ పేట, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో...ఆరోహీ ఇంటర్నేషనల్ స్కూల్' ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు,జనం కోసం అధ్యక్షులు కసిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ.. పైవిధంగా అన్నారు. ఆరోహీ ఇంటర్నేషనల్ స్కూల్' యజమాని దినేశ్ జైస్వాల్, ఉత్తర భారత సమాజం రంగారెడ్డి అర్బన్ జిల్లా కన్వీనర్ రాజ్ జైశ్వాల్ లతో కలిసి పాఠశాలను ప్రారంభించిన కసిరెడ్డి భాస్కరరెడ్డి... మాట్లాడుతూ పాఠశాల యజమాని దినేశ్ తక్కువ ఫీజులతో దేశానికి అక్కరకొచ్చే విద్యను అందించాలని భావించడాన్ని అభినందించారు. విద్యార్థులను యంత్రాలుగా కాకుండా భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో పౌర సేవలు అభివృద్ధి పనులను కమిషనర్ సమీక్ష సమావేశం




-మొదటిపేజీ తరువాయి

వర్షాకాల సన్నద్ధతను బలోపేతం చేయడానికి గుంతల పూడ్చివేత, ప్యాచ్ పనులు,రోడ్ల పునరుద్ధరణ, ఫుట్‌పాత్‌ల మెరుగుదల,నాలా అభివృద్ధి పనులు,నీటి నిల్వ నివారణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ రాకపోకలు, ప్రజల సౌకర్యం,పట్టణ సౌందర్యంలో మెరుగుదల ఉండేలా చూస్తూ,ప్రతి సర్కిల్‌లో ఒక మోడల్ జంక్షన్‌ను జూలై 15 లోగా అభివృద్ధి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.ప్రతిరోజూ ఒక వార్డు కార్యక్రమంలో అందిన ఫిర్యాదులపై పురోగతిని కూడా సమీక్షించడం జరిగింది,వార్డు తనిఖీల సమయంలో పౌరులు లేవనెత్తిన సమస్యలపై సకాలంలో చర్యలు తీసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది.అన్ని వార్డులలో పారిశుధ్య నిర్వహణ,పరిశుభ్రత ప్రమాణాలను పాటించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగింది.స్వీపింగ్ యంత్రాల వినియోగాన్ని గరిష్ఠ స్థాయికి పెంచాలని, క్షేత్రస్థాయి పర్యవేక్షణను బలోపేతం చేయాలని,జోన్ అంతటా సమర్థవంతమైన పారిశుధ్య కార్యకలాపాలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది.సామాజిక శ్రేయస్సు,ఆరోగ్యకరమైన జీవనశైలి,మెరుగైన ప్రజా సౌకర్యాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించి,అన్ని వయసుల వారికి అనువైన క్రీడా మరియు వినోద సౌకర్యాల అభివృద్ధికి తగిన ప్రదేశాలను గుర్తించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.జవాబుదారీతనం సమర్థవంతమైన పాలనకు ప్రాధాన్యతనిస్తూ, పనులను సకాలంలో పూర్తి చేయడానికి,ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అన్ని శాఖలు క్రమం తప్పకుండా చర్యల నివేదికలను సమర్పించాలని,శాఖల మధ్య సన్నిహిత సమన్వయం పాటించాలని కమిషనర్ సూచించారు.శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సమర్థవంతమైన పౌర సేవలను అందించడానికి పౌరుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి, క్షేత్రస్థాయిలో చురుకైన భాగస్వామ్యం,నిరంతర పర్యవేక్షణ,శాఖల మధ్య సమన్వయ ప్రయత్నాలు అత్యవసరం అని కమిషనర్ పునరుద్ఘాటించారు.

# కాంగ్రెస్ హామీలు అమలు కాలేదు

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శ

షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు, ఓటరు సమగ్ర సర్వే అవగాహన శిబిరం

కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ సురభి వాణిదేవి

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**నందిగామ, జూన్ 17(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో స్థానిక మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఓటరు సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) అవగాహన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పాలమూరు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఓటరు సమగ్ర సర్వే ప్రక్రియపై మాట్లాడుతూ, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తల ఓట్లు జాబితాలో సక్రమంగా ఉండేలా బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ అంశంపై పార్టీ తరపున ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. పాలమూరు -- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అంశంపై స్పందిస్తూ, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడి తెచ్చిన తర్వాతే ప్రభుత్వం పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. పాలమూరు ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఆలోచన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని, ఆ ప్రాజెక్టు పనులు నిలిచిపోవడానికి కాంగ్రెస్ నాయకుల వైఖరే కారణమని ఆరోపించారు. పార్టీ ఇన్‌చార్జి బైకాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఓటరు సమగ్ర సర్వే కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, పోలింగ్ బూత్ ఏజెంట్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వై. రవీందర్ యాదవ్, రాజా వరప్రసాద్, నరేందర్, ఎంఎస్ నటరాజ్, రాంబల్ నాయక్, లక్ష్మీనరసింహారెడ్డి, మిట్టు నాయక్, ఈట గణేష్, లక్ష్మణ్ నాయక్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల స్కూల్ గదుల నుంచే తెలంగాణ పునఃనిర్మాణం...

దేశ విద్యారంగానికి దిక్సూచిగా నిలిచేలా ఆరుట్ల టీపీఎస్...

ఎన్ని ఏడ్పులు ఏడ్చినా బీఆర్ఎస్ కు భవిష్యత్తు లేదు....

జరిగిన విధ్వంసం, దోపిడిని ప్రజలు ఏనాటికి మర్చిపోరు...

సీఎం రేవంత్ నేతృత్వంలో పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు..

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి....

ఆరుట్ల స్కూల్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగించిన ఎమ్మెల్యే...





**ఇబ్రహీంపట్నం జూన్ 17 ప్రజాజ్యోతి:** ఆరుట్ల స్కూల్ గదుల నుంచే తెలంగాణ పునఃనిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడి పాలన, చేసిన విధ్వంసాన్ని ప్రజలు ఏనాటికి మర్చిపోలేరని.... ఎన్ని ఏడ్పులు ఏడ్చినా ఆ పార్టీకి భవిష్యత్తులేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరుట్లలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు 'థ్యాంక్యూ సీఎం రేవంత్ సర్' అనే ప్లకార్డులు, నినాదాలతో ముఖ్యమంత్రికి స్వాగతం పలకటం ఆకట్టుకుంది. తమ స్కూల్ కు వచ్చిన విశిష్ఠ అతిధితో పిల్లలు, అక్కడి సిబ్బంది కరచాలనం చేస్తూ, ఫోటోలు దిగుతూ సంబరపడ్డారు. పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభకు పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చారు. సీఎం రేవంత్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వేదికపైకి వచ్చే క్రమంలో, అలాగే నేతల ప్రసంగం సమయంలో జనం కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది. కలల ప్రాజెక్టును ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తొలుత పూర్తిచేయించి, ప్రారంభోత్సవం చేస్తున్నందుకు గానూ ఈ ప్రాంత ప్రజలంతా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరముందన్నారు. విద్యారంగంలో దేశానికి దిక్సూచిగా ఆరుట్ల స్కూల్ నిలుస్తుందని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులతో రాష్ట్రం అనేక సమస్యల్లో కూరుకుపోయిందని మల్ రెడ్డి వివరించారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారు మాటలతో బెదిరించాలని చూస్తే భయపడే వారు లేరని హెచ్చరించారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని కొనసాగిస్తూ తమ ప్రభుత్వం తెలంగాణ వికాసం దిశగా కృషి చేస్తోందని చెప్పారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగబోదని... తనను నమ్మిన నియోజకవర్గ ప్రజల కోసమే పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ విద్యా కమిషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ గురునాథ్ రెడ్డి, ఉన్నతాధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్‌లో వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ 5వ బ్రాంచ్ ప్రారంభం

ముఖ్య అతిథిగా పాల్గొన్న శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ 5వ బ్రాంచ్‌ను శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో, రామకృష్ణ వీధి రోడ్డు చివరన ఏర్పాటు చేసిన ఈ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజంలోని చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందాలనుకునే యువత, మహిళా సంఘాలకు రుణ సౌకర్యాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేయడంలో కో-ఆపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్న వ్యాపారస్తులు రుణాలు పొందడం ద్వారా తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణతో రుణాలను తిరిగి చెల్లించడం ద్వారా మరింత మందికి సాయం చేసే అవకాశం కలుగుతుందని సూచించారు. ముఖ్యంగా మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారవేత్తలకు ఈ సొసైటీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులు జి. నర్సింగ్ రావు, లక్ష్మీనారాయణ, జి. ప్రసాద్ నాని తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రామారావు, మయ్య, కె. నాగరాజు, బి. తిరుపతిరావు, డి. వెంకటేశం, కె. వెంకట పద్మావతి, యు. రమాదేవి, మహిళా గ్రూప్ లీడర్ మంజుల తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి, కమిటీ సభ్యులకు, వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు, ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆర్థికాభివృద్ధికి మరో అడుగు వివేకానంద నగర్‌లో ప్రారంభమైన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ 5వ బ్రాంచ్ స్థానిక ప్రజలకు, ముఖ్యంగా మహిళా సంఘాలు, చిన్న వ్యాపారవేత్తలకు ఆర్థిక సహకారం అందిస్తూ స్వయం ఉపాధి, వ్యాపారాభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పించనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈనెల 23న జరగనున్న బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాట్లను పరిశీలించిన కృష్ణారావు



**కూకట్ పల్లి, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** ఈనెల 23వ తేదీన జరుగు శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపధ్యంలో సమావేశం జరగనున్న నరేన్ గార్డెన్స్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు శంభీ పూర్ రాజు, రాగిడి లక్ష్మారెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మజ్జిగ, భోజనాలు ఏర్పాట్లు సమావేశ ప్రాంగణం, అన్ని సక్రమంగా ఉండేటట్లు ఆర్గనైజేషన్ కమిటీకి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు కొమిరిశెట్టి సాయి బాబు, నవతా రెడ్డి, శేర్లింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలనతోనే మహిళా సంక్షేమం సాధ్యం : జంపన ప్రతాప్

. పెన్షన్ లైన్ కమ్యూనిటీ హాల్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న జంపన

. ప్రతి మహిళకు సంక్షేమ పథకాలు చేరేలా ఎమ్మెల్యే శ్రీగణేష్ కృషి

ఇందిరమ్మ పాలనతోనే మహిళా సంక్షేమం అభివృద్ధి సాధ్యం : జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ పాలనతోనే మహిళల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా బుధవారం కంటోన్మెంట్ ఒకటవ వార్డు పెన్షన్ లైన్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా కోఆర్డినేటర్ మంజుల, స్థానిక నాయకులు, మహిళలతో కలిసి జంపన ప్రతాప్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించడం ప్రభుత్వం మహిళల పట్ల చూపుతున్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గంలోని ప్రతి మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అహర్నిశలు కృషి చేస్తున్నారని, బస్తీలు, కాలనీలను సందర్శిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు జంపన ప్రతాప్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హన్మంత్ రావు, జగదీష్, నారాయణ, ఆత్మారావు, సురేష్, శ్రీకాంత్, కుప్పస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సొంతింటి ఆనందం

చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్

గుంజలపహాడ్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు



**నందిగామ, జూన్ 17(ప్రజాజ్యోతి):** జిల్లేడు చౌదరిగూడ మండలంలోని గుంజలపహాడ్ గ్రామంలో మూడు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నూతన గృహ యజమానులకు సంప్రదాయబద్ధంగా వస్త్రాలు పంపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి చౌదరిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ హాజరై నూతన గృహ యజమానులకు శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజు సత్యనారాయణ రెడ్డి, బోయ రామచంద్రయ్య, రజిత, నర్సింలు, వెంకట నర్సింహారెడ్డి, బంధయ్య, గోపాల్ రెడ్డి, సలీమ్, చెందు, గోబిర్య నాయక్, శివ, వెంకట్రాములు, నాగేందర్, నీలయ్య, బాలరాజు, భాస్కర్, సురేందర్, నవీన్, అశోక్, మొగులయ్య, మండల నాయకులు, గుంజలపహాడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

# సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్



**శామీర్ పేట్, జూన్ 17,(ప్రజాజ్యోతి)** పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె. ఉన్ని కృష్ణన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు అత్యంత శ్రమ చేస్తున్న అందుకు తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయన్నారు. కార్మికుల వేతనాలు పెరగడంలేదని, కాని రోజురోజుకి నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంసి పల్లి మున్సిపల్ కార్మికులకు ఒక పూట డ్యూటీ, వారంతపు సెలవులు, పండుగ సెలవులు, సోప్స్, ఆయిల్, యూనిఫాం తో పాటు ఈఎస్ఐ కార్డు, పిఎఫ్ స్లిప్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ జాం రవి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుగుణ, బాలయ్య ,కృష్ణ,నవనీత,శ్రీను, జ్యోతి, రాజు, రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ కార్మికులను ఇతర ప్రాంతాలకు పంపిస్తారనే ఆందోళనలో కార్మికులు.

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీతో హర్షం వ్యక్తం చేసిన కార్మికులు.

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 17(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ మదర్ డైరీ లో చాలా కాలంగా విధులు నిర్వర్తిస్తున్న 64 మంది కార్మికులను భువనగిరి, ఆలేరు,కోదాడ,సూర్యాపేట, తాండూరు ఇలా మొత్తం 42 మదర్ డైరీ యూనిట్లకు హయత్ నగర్ మదర్ డైరీ లో పనిచేస్తున్న కార్మికులను ఆయా యూనిట్లకు ట్రాన్స్ ఫర్ చేసేందుకు లిస్టు రూపొందించారనే ఆందోళనతో హయత్ నగర్ మదర్ డైరీలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులు మంగళవారం రాత్రి హయత్ నగర్ మదర్ డైరీ కి విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను కలుసుకొని తమ గోడును వెళ్ళబోసుకున్నారు.గత మూడు రోజులుగా తమను విధుల్లోకి రానివ్వడం లేదని, అక్కడ కనిపించినా కూడా ఇక్కడకు అక్కడకు వెళ్లాలంటూ ఈసడించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా తమకు జీతాలు ఇవ్వకున్నా భవిష్యత్తులో సంస్థ తమకు అండగా ఉంటుందనే నమ్మకంతో ఎన్నో కష్టనష్టాలను దిగమింగుకున్నామన్నారు. అక్కడికి వెళ్లిన చాలా సంవత్సరాలుగా తాము ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నామని,ఎక్కడో బిహారీలను ఇక్కడకు తీసుకువచ్చి స్థానికంగా ఉన్న తమను దూరప్రాంతాలకు పంపించడం భావ్యం కాదని,కొందరు రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్నారని, మరికొందరు ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొని అందుబాటులో ఉన్న మదర్ డైరీ సంస్థలో పనులు చేసుకుంటున్నామన్నారు. కార్మికుల ఆవేదనను సావధానంగా ఆలకించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సంస్థ మనుగడ కొనసాగించాలంటే ప్రతి కార్మికుడు కష్టపడి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బిహారీలను కొందరిని తొలగించి స్థానికులకు అవకాశం కల్పిస్తామన్నారు.70 ఏళ్ల వయస్సు పైబడినవారు తమకు వయస్సు సహకరించడం లేదని స్వచ్ఛందంగా వీఆర్ఎస్ తీసుకుంటామంటే బోర్డు తీర్మానం పెడతామన్నారు. ఎవరైనా స్వచ్ఛందంగా వేరే యూనిట్లకు వెళతామంటే అభ్యంతరం లేదన్నారు. కష్టపడి పని చేసే వాళ్లకు అవకాశం కల్పిస్తామని,



మేం కష్టపడకుండా జీతం తీసుకుంటామంటే సంస్థకు వద్దన్నారు. నేను ఏసీ రూమ్ లోనే ఉంటాను, బ్రాయిలర్ వద్దకు వెళ్ళను, ప్యాకింగ్ వద్దకు వెళ్ళను అంటే కుదరదు అన్నారు. కష్టకాలంలో సంస్థ చైర్మన్ డైరెక్టర్ ల సహకారంతో గట్టెక్కామన్నారు. సంస్థ అభివృద్ధిలోకి వచ్చేవరకు అందరూ కష్టపడాలన్నారు. కార్మికుల పని సామర్థ్యాన్ని బట్టి వారికి పనులు అప్పగిస్తామని ఈ పనులను చైర్మన్ ఎండి సీఈవో అప్పగిస్తారన్నారు. బిహారి వాళ్ళ స్థానంలో మిమ్మల్ని నియమించడం జరుగుతుందని మీ సామర్థ్యాన్ని నిరూపించుకుంటే భవిష్యత్తులో మీకు సముచిత స్థానం దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా మరో కార్మికుడు స్వామి మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాలుగా సంస్థలో పనిచేస్తున్నానని, తాము కష్టపడి విజయవాడ నుండి పాలు తీసుకొని వచ్చి రెండు లక్షల పదివేలు అమ్మి ఆ స్థలాన్ని కోనడం జరిగిందన్నారు.ఇప్పటికే డైరీ 100 కోట్ల నష్టాల్లో ఉందని, ప్రైవేట్ సెక్యూరిటీ పై తమకు అనుమానాలు ఉన్నాయని,డిపార్ట్మెంట్ సెక్యూరిటీ పెట్టి స్టాంపు వేయించి బిల్లు చేయాలన్నారు. అనంతరం నార్మాక్స్ మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాలు తీసుకురావడం వరకే మన బాధ్యత అని ప్యాకింగ్ చేసి పాసింగ్ చేసి తీసుకువెళ్లే ఇష్టం వారిదే అన్నారు. సెక్యూరిటీని వాళ్లే నియమించుకోవడం వలన సంస్థకు16లక్షల రూపాయలు ఆదా అవుతుంది అన్నారు. సెక్యూరిటీ దగ్గర తమకు విధులు లేవని ఆందోళన చెందవద్దని అంత మొత్తంలో మీకు పనులు కల్పించే బాధ్యత సంస్థ తీసుకుంటుందన్నారు. వారు సంస్థ పై పెట్టుబడి పెట్టారు కనుక మనపై నమ్మకం ఉండొచ్చు ఉండకపోవచ్చు అన్నారు. స్వామి అనే కార్మికుడికి 70 ఏళ్లు ఉన్నాయని ఆయన వయసుకు తగ్గట్టుగా పని కల్పిస్తామన్నారు. ఎలాంటి అపోహలకు తావు లేదన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఇచ్చిన హామీతో కార్మికులు సంతృప్తి చెందారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు,మదర్ డైరీ సీఈవో లింగారెడ్డి,నార్మల్ డైరీ ఎండి కోదండపాణి,కార్మిక నాయకుడు చిర్రా వెంకట్ రెడ్డి, శ్రీనివాసరాజు, లక్ష్మణ్, గణేష్, కిషన్, బాల్ నరసింహ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ప్రారంభించిన ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్

రాష్ట్రంలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంకితం

ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యం.

తెలంగాణ విద్యారంగంలో దేశానికి రోల్ మోడల్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం జూన్ 17 ప్రజాజ్యోతి:** తెలంగాణ భవిష్యత్ అద్దాల మేడల్లోనో, రంగుల గోడల్లోనో లేదని, తరగతి గదుల్లోనే ఉందనే సంపూర్ణ విశ్వాసంతో ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర మంత్రులతో కలిసి బుధవారం ప్రారంభించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలతో మాట్లాడిన తరువాత విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రేక్ ఫాస్ట్ చేశారు. ప్రీ–ప్రైమరీ విభాగాలను, పాఠశాల లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్స్ ను సందర్శించి సౌకర్యాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి మొక్క నాటిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డాన్స్, మ్యూజిక్ రూమ్ ను సందర్శించారు. ఫుట్ బాల్ గ్రౌండ్ ను సందర్శించి విద్యార్థులతో కాసేపుజ్ ఫుట్ బాల్ ఆడిన సీఎం.

అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, ఆరుట్లలో ప్రారంభమైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కేవలం ఒక గ్రామానికే పరిమితం కాదని, తెలంగాణ రాష్ట్రంలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంకితమని పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్ అద్దాల మేడల్లోనో, రంగుల గోడల్లోనో లేదని, తరగతి గదుల్లోనే ఉందనే సంపూర్ణ విశ్వాసంతో ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. విద్యా కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఇప్పటికే 1,814 మంది విద్యార్థులు చేరడం సంతోషకరమని,






ఒక ప్రభుత్వ పాఠశాలకు 'నో అడ్మిషన్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ విద్యపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి అభినందించారు. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికి ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని గుర్తు చేశారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు ప్రభుత్వ పాఠశాలలో చదివారని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ముఖ్యమంత్రి స్థాయికి చేరానని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులుగా ఎదిగి తమ తల్లిదండ్రులు ఆత్మగౌరవంతో జీవించేలా చేయాలని పిలుపునిచ్చారు. విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఆరుట్ల గ్రామం తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తుందని తాను విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫారాలు, కిట్లను అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందించే కార్యక్రమాలను చేపట్టామని పేర్కొన్నారు. డిసెంబర్ 9న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో విద్యార్థులు ఫుట్‌బాల్ ఆడే అవకాశాన్ని కల్పించామని, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అనవసర రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. విమర్శించే వారికి ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను చూపించాలని, ప్రజలు అండగా నిలిస్తే అద్భుతాలు సృష్టించి తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ విద్యా కమిషన్ చైర్‌పర్సన్ ఆకునూరి మురళి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ గురునాథ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు, ఉన్నతాధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

బాకారం జాగీర్‌లో జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ప్రారంభం

సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్

**మొయినాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని ప్రతి ఇంటికి కులాయి ద్వారా అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని బాకారం జాగీర్ గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ హారిక, ఏఈలు వెంకటేశ్వర్లు, ప్రియదర్శిని, ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో జల్ జీవన్ మిషన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు పథకం ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తికి రోజుకు 55 లీటర్ల నాణ్యమైన తాగునీటిని



అందించడం అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిధులతో జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలవుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు నీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. బాకారం జాగీర్ గ్రామంలో సుమారు 700కు పైగా నల్లా కనెక్షన్లు ఉన్నాయని, ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న పాత వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం మిషన్ భగీరథ అధికారులను కోరామని, దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే నూతన వాటర్ ట్యాంక్ మంజూరు చేసే అవకాశముందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, వార్డు సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, ఉపేందర్ యాదవ్, అనిల్ కుమార్, రవి, దినేశ్ రెడ్డి, రాఘవరెడ్డి, శ్రీకాంత్, మహేందర్, కరోబార్ జగన్నాథ్, మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల పూజా కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్



**కూకట్ పల్లి, జూన్ 17 (ప్రజా జ్యోతి)** : మియాపూర్‌లో నిర్వహించిన సమ్మక్క-–సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవ కార్యక్రమానికి రాచమల్ల కృష్ణ పటేల్ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, రామచంద్ర, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, కరుణాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, తిరుపతి, తాంద్ర రాంచందర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, వాసు, దినేష్ గౌడ్, గిరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

– పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రత్నం, కౌన్సిలర్ మనీషా అనంత్‌రెడ్డి





**చేవెళ్ల, జూన్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.10 లక్షల ఎంపీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కె.ఎస్. రత్నం, బీజేపీ సీనియర్ నాయకుడు కంజర్ల ప్రకాష్, స్థానిక వార్డు కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంత్‌రెడ్డితో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కె.ఎస్. రత్నం మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. కాలనీలో రహదారి సమస్యను గుర్తించి ఎంపీ నిధుల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్ మనీషా అనంత్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానికుల విజ్ఞప్తి మేరకు రూ.10 లక్షలు మంజూరు చేయించి సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే కాలనీవాసులకు రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చి 12వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం, డాక్టర్ వైభవ్ రెడ్డి ఆంజనేయులు గౌడ్, చేవెళ్ల బీజేపీ కౌన్సిలర్స్ దయాకర్, మీనాక్షి సత్యనారాయణ. బీజేపీ నాయకులు మాణిక్య రెడ్డి శర్వా లింగం, కుంచం శ్రీనివాస్, అశోక్ ఇంద్రసేన రెడ్డి, పత్తి సత్యనారాయణ చంద్రశేఖర్ రెడ్డి, పాగా వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి మహేందర్, శేఖర్ రెడ్డి, గణేష్ జైసింహా పురషోతం, అభిశేఖర్ మధుకర్ మహేష్ శ్రీనివాస్ కాలనీ అభిలాష్ వాసులు రామ స్వామి ప్రకాష్ గౌడ్ హరి శ్రీధర్ రెడ్డి యదయ్య, గోపాల్ రెడ్డి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# వోక్సెన్‌లో 68వ వార్షిక నాసా సదస్సు విజయవంతం



**హైదరాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** : దేశంలోనే అతిపెద్ద విద్యార్థుల ఆధ్వర్యంలోని ఆర్కిటెక్చర్ సమావేశాలలో ఒకటైన 68వ వార్షిక నాసా సదస్సు(ఏఎన్సీ) 2026ను వోక్సెన్ విశ్వవిద్యాలయం జూన్ 11-14 తేదీల్లో హైదరాబాద్ క్యాంపస్‌లో విజయవంతంగా నిర్వహించింది. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా 4,500 మందికి పైగా ఆర్కిటెక్చర్ విద్యార్థులు, 500 మందికి పైగా ఆర్కిటెక్టులు, డిజైనర్లు, విద్యావేత్తలు, పరిశ్రమ నాయకులు, విధాన రూపకర్తలు పాల్గొన్నారు. వోక్సెన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, ప్లానింగ్, నాసా ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మలేషియాకు చెందిన ఆర్కిటెక్ట్ ఆర్.కెవిన్ మార్క్ లో, ఆర్కిటెక్ట్–విద్యావేత్త ఆర్.నూరు కరీం, ప్రముఖ ఆవిష్కర్త సోనమ్ వాంగ్‌చుక్ కీలకోపన్యాసాలు ఇచ్చారు. గాయకుడు, సంగీత దర్శకుడు అమాల్ మాలిక్ ప్రత్యేక ప్రత్యక్ష ప్రదర్శన అందించారు. ఈ సదస్సులో 10 మాస్టర్‌క్లాస్‌లు, 20 సెమినార్లు, 60 వర్క్‌షాప్‌లు నిర్వహించగా, వాస్తుశిల్పం, సుస్థిరత, పట్టణాభివృద్ధి, సాంకేతికతలు, వారసత్వ పరిరక్షణ అంశాలపై చర్చలు జరిగాయి. నాసా ఇండియా రీసెర్చ్ కాన్ఫరెన్స్ రెండో ఎడిషన్ కూడా నిర్వహించారు. అలాగే రూబెన్స్ ట్రోఫీ, స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ ట్రోఫీ, గృహ ట్రోఫీ, వార్షిక నాసా డిజైన్ పోటీ తుది జ్యూరీలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించారు.

# మావేరిక్స్ రోటరీ క్లబ్ సౌజన్యంతో భూ పోరాట కేంద్రంలో పేదలకి నీటి వసతి

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 17 (ప్రజాజ్యోతి)** గత నాలుగు సంవత్సరాలుగా అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని రావి నారాయణ రెడ్డి కాలనీ ఫెజ్ 3 భూ పోరాట కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) నాయకత్వంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న నీరుపేద ప్రజలకి హైదరాబాద్ మావేరిక్స్ రోటరీ క్లబ్ వారి సహకారంతో కొంత మేరకు నీటి కొరత తగ్గింది.ఆరు లక్షల విలువ గల సోలార్ తో నడిచే నీళ్ల పంపుని బుధవారం రోజున హైదరాబాద్ మావేరిక్స్ రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్వి రాంప్రసాద్ నీటి పంపు దాత బాల్కొటి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ మావేరిక్స్ రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ఎస్వి రాంప్రసాద్ మాట్లాడుతూ మనుషులు జీవించటానికి కావాల్సిన ఎలాంటి కనీస వసతులు భూ పోరాట కేంద్రంలో లేకున్న కూడా నాలుగేళ్లుగా ఇక్కడ వేల మంది ప్రజలు వారి పిల్లలతో కలిసి క్రమశిక్షణతో జీవించటం అనేది ఒక గొప్ప విషయం అన్నారు.తమ సంస్థ అందించిన సోలార్ లైట్ల కింద కూర్చొని పిల్లలు చదువుకోవటం, ట్యూషన్ చెప్పటం లాంటి సంఘటనలు చుసిన ప్రతి సారి ఎన్ని పైసలు ఖర్చు చేసిన రాని ఆనందం ఇక్కడ చదువుకునే వాళ్ళని చూస్తే వస్తుందని



అన్నారు.ఈ ప్రాంత ప్రజలు పర్యావరణానికి ఇచ్చే ప్రధాన్యతను చూస్తే బంజారాహిల్స్ లాంటి ప్రాంతాల్లో బంగ్లాల్లో నివసించి అనేక మందికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసల వర్షం కురిపించారు.భవిష్యత్తులో కూడా ఇక్కడి ప్రజలకి మౌలిక వసతుల కల్పించటం కోసం మరి ముఖ్యంగా చదువుకునే విద్యార్థుల కోసం మేము తప్పకుండ ఎలాంటి సహకారాన్ని అయినా మా సంస్థ తరుపున అందించటానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.మంచి మనసుతో పేద ప్రజలకి సహాయం చేస్తున్న రోటరీ క్లబ్ సంస్థ వారికీ భూ పోరాట కమిటీ నాయకులు శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ అధ్యక్షులు కళ్యాణ్,కార్యదర్శి లక్ష్మి,రోటరీ క్లబ్ హైదరాబాద్ మావేరిక్స్ అధ్యక్షులు సురేష్ బాబు,కార్యదర్శి మాధవి,కోశాధికారి ఆశ రామకృష్ణ,సభ్యులు అజయ్ కుమార్,శేఖర్ గోగినేని, విజయలక్ష్మి,బిజెఆర్ మైనింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ మరియు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి,పబ్బతి లక్ష్మణ్,అబ్దుల్లాపూర్ మెట్టు మండల సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా మరియు సిపిఐ నాయకులు దాసరి ప్రసాద్,పొన్నాల యాదగిరి,నవనిత,సైదులు,మధు,పేరాల గోపి,ఆవుల యాదగిరి,రాఘవేంద్ర,వినోద్ నాయక్,గణేష్ నాయక్ మరియు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కోల్డ్ వార్...

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన తరుణంలో.. కీలక నేతల మధ్య అభిప్రాయ బేధాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతు న్నాయి. ఇటీవల మాజీ మంత్రి షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యల దుమారం పూర్తిగా చల్లారకముందే.. తాజాగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన 'హిట్లర్' వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ బహిరంగంగానే అసమ్మతి వ్యక్తం చేయడం ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.. పీసీసీ చీఫ్ క్లారిటీ ఇటీవల ఒక ప్రైవేట్ న్యూస్ ఛానల్ నిర్వహించిన టాక్ షోలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్‌కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. గతంలో బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలనలో కొన్నిసార్లు హిట్లర్ లాంటి కఠిన నిర్ణయాలు కూడా అవసరమనే కోణంలో వ్యాఖ్యానించారు. దీనిపై యాంకర్ ప్రశ్నించగా పీసీసీ చీఫ్ ఏమాత్రం సంకోచించకుండా తన అసంతృప్తిని బయటపెట్టారు. "సీఎం రేవంత్ రెడ్డి చేసిన హిట్లర్ వ్యాఖ్యలతో నేను ఏకీభవించను. అది పూర్తిగా ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. హిట్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒక క్రూరమైన నియంతగా.. విలన్‌గా భావిస్తారు. అలాంటి వ్యక్తిని ఎవరూ ఆదర్శంగా తీసుకోలేరు.. ఆయన చర్యలను సమర్థించలేం" అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అంతేకాదు ఈ అంశంపై ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టాన వర్గాల్లో కూడా అంతర్గతంగా చర్చ జరిగినట్లు ఆయన వెల్లడించడం విశేషం. గాంధీ సిద్ధాంతాలను నమ్మే కాంగ్రెస్ పార్టీలో ఇలా నియంతల ప్రస్తావన రావడం సరికాదనే భావన ఆయన మాటల్లో వ్యక్తమైంది. హైడ్రా చర్యలపై కీలక వ్యాఖ్యలు ఇదే ఇంటర్వ్యూలో హైదరాబాద్‌లో సంచలనం సృష్టిస్తున్న హైడ్రా పనితీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు



చేశారు. నగరంలో చెరువుల పరిరక్షణకు.. అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా చర్యలు అవసరమేనని ఆయన అంగీకరించారు. అయితే అదే సమయంలో బాధితుల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. హైడ్రా చర్యల వల్ల పేదలకు లేదా ఎవరికైనా అన్యాయం జరిగిందని తన వద్దకు వస్తే, వారికి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయిలో అధికారుల తొందరపాటు చర్యల వల్ల తప్పులు జరిగి ఉండవచ్చని.. అలాంటి వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారుప్రతిపక్షాల విమర్శలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయానికి భిన్నంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి లాంటి పీసీసీ చీఫ్ బహిరంగంగా స్పందించడం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీనిని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నేతలు అస్త్రంగా మార్చుకున్నారు. "ముఖ్యమంత్రి వైఖరి పార్టీ నేతలకే నచ్చడం లేదనడానికి ఇదే నిదర్శనం" అని గులాబీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో తనపై వచ్చిన నెగెటివ్ కథనాల వెనుక కాంగ్రెస్ పార్టీలోని కొందరు కీలక నేతల హస్తం ఉందనే అనుమానంతో పీసీసీ చీఫ్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి ఆయన కొందరు ముఖ్య నేతలతో కాస్త దూరంగానే ఉంటున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మొత్తానికి షబ్బీర్ అలీ వ్యాఖ్యల వివాదం.. పీసీసీ చీఫ్‌పై మీడియా కథనాలు.. ఇప్పుడు రేవంత్ వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ ఓపెన్ స్టేట్‌మెంట్స్.. ఇవన్నీ తెలంగాణ కాంగ్రెస్‌లో 'కోల్డ్ వార్' నడుస్తోందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ మలుపులు తిరుగుతాయో చూడాలి

# మెట్రోలో బ్లేమ్ గేమ్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేయాల్సిన మెట్రో రైల్ ఫేజ్-2 విస్తరణ ప్రాజెక్టు ఇప్పుడు తీవ్రమైన రాజకీయ చదరంగంలో చిక్కుకుంది. కేవలం మౌలిక వసతుల ప్రాజెక్టుగా సాగాల్సిన మెట్రో వ్యవహారం కాస్తా, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర రాజకీయ యుద్ధానికి దారితీసింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మొదటి దశ మెట్రోను దాదాపు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ ముగిసిందని, జపాన్ ఆర్థిక సాయంతో ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తక్కువ వడ్డీకి రూ. 13,600 కోట్ల రుణం లైన్ క్లియర్ అయిందని భావిస్తున్న తరుణంలో కేంద్రం నుంచి బ్రేకులు పడ్డాయనే వార్త ఒక్కసారిగా దుమారం రేపింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్ అండ్ టీ సంస్థ మొదటి దశలో భారీ నష్టాలు రావడంతో రెండో దశ 122 కిలోమీటర్ల విస్తరణను చేపట్టేందుకు నిరాకరించిందని తెలిపారు. కేంద్రం సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం రూ. 30,000 కోట్ల విలువైన మెట్రో ఆస్తులను రూ. 15,000 కోట్లకు కొనుగోలు చేయడానికి సిద్ధపడిందని, జపాన్ సంస్థ నుంచి వచ్చిన రూ. 13,600 కోట్ల రుణాన్ని ఐఆర్ఎఫ్సీ ద్వారా కేవలం 4 శాతం వడ్డీకే రీఫైనాన్స్ చేయడానికి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్ర వాటాగా రూ. 1,400 కోట్లు కూడా చెల్లించామన్నారు. అయితే, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రాజకీయ కారణాలతో, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి ఈ నిధుల బదిలీని అడ్డుకున్నారని రేవంత్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కిషన్ రెడ్డి పగలు బీజేపీలో, రాత్రి వేళ బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ కేంద్రానికి ఇష్టం లేకపోతే ఎన్ఓసీ ఇస్తే రాష్ట్రమే పూర్తి భారాన్ని మోస్తుందని సవాల్ విసిరారు.ముఖ్యమంత్రి ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అంతే తీవ్రంగా ఖండిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కు వ్యతిరేకం కాదని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఇప్పటికే దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం నిధులు కేంద్రమే ఇవ్వబోతోందని, ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసేటప్పుడు సమగ్ర పరిశీలన అవసరమని పేర్కొన్నారు. తనపై రేవంత్ రెడ్డి చేస్తున్నవన్నీ అభూతకల్పన లని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందిందని, ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించడానికే ఈ మెట్రో డ్రామా ఆడుతున్నారని రివర్స్ అటాక్ చేశారు. సీనియర్ జర్నలిస్టులతో కమిటీ వేసి నిజాలు నిరూపిస్తే తాను రాజీనామాకైనా సిద్ధమని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.ఈ వివాదంలోకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు కూడా ఎంట్రీ ఇచ్చారు. మెట్రో ప్రాజెక్టు ఆలస్యానికి, రుణాల నిలిపివేతకు రేవంత్ రెడ్డి పరిపాలనా అసమర్థతే కారణమని ఆయన విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే మెట్రో మొదటి దశను విజయవంతంగా పూర్తి చేశామని, తాము సిద్ధం చేసిన ఫేజ్-2 రూట్ మ్యాప్‌లను మార్చడం వల్లే ప్రాజెక్ట్ గందరగోళంలో పడిందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్, బీజేపీలు కలిసి కుట్ర చేస్తున్నాయంటూ రేవంత్ రెడ్డి కొత్త కథలు అల్లుతున్నారని విమర్శించారు.ఈ ముక్కోణపు రాజకీయ యుద్ధం మధ్య నలిగిపోతున్నది మాత్రం సగటు హైదరాబాద్ పౌరుడే. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, చాంద్రాయణగుట్ట, నాగోల్ కారిడార్లను అనుసంధానిస్తూ ప్రతిపాదించిన 122 కిలోమీటర్ల భారీ విస్తరణ ఇప్పట్లో పట్టాలెక్కేలా కనిపించడం లేదు. ఎల్ అండ్ టీ నుంచి మొదటి దశ మెట్రో ఆస్తుల బదిలీ, రుణాల టేకోవర్ సవ్యంగా సాగితేనే రెండో దశకు అంతర్జాతీయ బ్యాంకుల నుంచి నిధులు సమకూరుతాయి. ఇప్పుడు ఐఆర్ఎఫ్సీ లోన్ క్లియరెన్స్ పెండింగ్‌లో పడటం ప్రాజెక్టు టైమ్‌లైన్‌ను దెబ్బతీస్తుంది. టెక్నికల్ కారణాల కంటే ఇక్కడ ఇగోలు, రాజకీయ ప్రయోజనాలే ఎక్కువైపోయాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోతే మెట్రో వంటి మెగా ప్రాజెక్టులు ముందుకు పడవు.గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ట్రాఫిక్ కష్టాలు తీరాలన్నా, రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు రావాలన్నా మెట్రో ఫేజ్-2 అత్యంత కీలకం. దేశంలోని అహ్మదాబాద్, ఉత్తరప్రదేశ్, వైజాగ్ వంటి నగరాలకు మెట్రో నిధులు వస్తున్నప్పుడు హైదరాబాద్‌కు ఎందుకు ఆలస్యం అవుతుందనే రాష్ట్ర ప్రభుత్వ

# నూతన పంచాయతీ సెక్రెటరీ లావణ్య కు,బదిలీపై వెళ్తున్న రవణీలను సన్మానించిన

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

**చిన్నారులకు పాలకవర్గంతో కలిసి అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్ శ్రీరాములు**



**కొత్తూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో నూతన పంచాయతీ సెక్రటరీగా లావణ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు.అలాగే బదిలీపై వెళ్తున్న పంచాయతీ సెక్రెటరీ రవణీలను,నూతన పంచాయతీ సెక్రెటరీ లావణ్య ను పాలకవర్గంతో కలిసి శాలువాతో సర్పంచ్ బోకుల శ్రీరాములు సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ శ్రీరాములు ఆకాంక్షించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నూతన కార్యదర్శిని కోరారు.అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీరాములు వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అభ్యాసన పుస్తకాలు,ఆటవస్తువులను అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్, వార్డు సభ్యులు బోకుల రాజు,దయ్యాల రజిత శ్రీను,ఎం.చందర్ నాయక్,కృష్ణ,శివ లింగం, ఉపాధ్యాయులు సత్యం,అంగన్‌వాడీ టీచర్ రేణుక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

**- బీజేవైఎం నేత డా. వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల జూన్ 17(ప్రజా జ్యోతి):** ఓటరు జాబితాల ప్రత్యేక సమీక్ష (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వైభవ్ రెడ్డి అన్నారు. ఎస్ఐఆర్ అనేది భారత ఎన్నికల సంఘం చేపడుతున్న సాధారణ ప్రక్రియలో భాగమని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, డూప్లికేట్ ఓట్లను నివారించడం, ఓటరు వివరాల్లో మార్పులు చేర్పులు చేయడం కోసం ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌పై ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల సంఘం సిబ్బంది ఇంటింటికీ వచ్చినప్పుడు ప్రజలు సహకరించి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. అర్హులైన పౌరుల ఓటు హక్కును పరిరక్షించడమే ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యమని డా. వైభవ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు.

# "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా హ్యుందాయ్ షోరూమ్‌లో ట్రాఫిక్ అవగాహన సదస్సు

**అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ వినియోగం ప్రమాదాలపై అవగాహన -- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి : ట్రాఫిక్ పోలీసులు**



**బోయిన్ పల్లి, జూన్ 17 (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్-1) కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హ్యుందాయ్ షోరూమ్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో రహదారి భద్రతకు సంబంధించిన పలు అంశాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. అలాగే హెల్మెట్, సీట్ బెల్ట్‌ల వినియోగం, లేన్ క్రమశిక్షణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వి. సర్దార్ నాయక్, అదనపు ఇన్‌స్పెక్టర్ పి. రమణయ్య, హ్యుందాయ్ షోరూమ్ మేనేజర్‌తో పాటు షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ట్రాఫిక్ నిబంధనలపై తమ సందేహాలను నివృత్తి చేసుకుని, రహదారి భద్రతకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమానికి మంచి స్పందన లభించినట్లు ఏసీపీ జి. శంకర్ రాజు తెలిపారు.

# లైబ్రరీ భవనాన్ని ఎస్సీ బాలికల హాస్టల్‌కు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్
- ఆర్డీఓకు ఎస్ఎఫ్ఐ వినతి



**చేవెళ్ల, జూన్ 17 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న లైబ్రరీ భవనాన్ని ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహానికి కేటాయించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. 2018లో చేవెళ్లకు ఎస్సీ బాలుర, బాలికల కళాశాల హాస్టళ్లు మంజూరైనా ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. అద్దె బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో భవన యజమానులు హాస్టళ్లకు భవనాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. దీంతో పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ నియోజకవర్గంగా ఉన్న చేవెళ్లలో ఎస్సీ విద్యార్థుల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఎస్సీ బాలికల కళాశాల వసతిగృహం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాల ముట్టడి చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి పోరాట ఫలితమే గుర్తింపు కార్డుల మంజూరు..

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు--- ప్రవీణ్



**కత్బుల్లాపూర్ జూన్ 17(ప్రజాజ్యోతి )** నేడు కళాకారులకు నిష్పక్షపాతంగా నిజమైన కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసిన సందర్భంగా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ శ్రీ ఏనుగు నరసింహా రెడ్డి ఐఏఎస్ ని ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి కార్యదర్శి పల్లె నరసింహా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కళాకారునికి గుర్తింపు తప్పకుండా లభిస్తుంది ప్రభుత్వం చేపట్టిన ఈ మహాద్కార్యాన్నీ కళాకారులందరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. మంగళవారం రోజున ప్రారంభ దశలో కొంతమందికి కార్డులు ఇవ్వడం జరిగింది.అదే వరసలో ప్రతి అర్హులైన కళాకారుడికి గుర్తింపు కార్డులు మంజూరు చేయుటకై ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని తెలిపారు.ఇంకా ఎవరైనా నమోదు చేయని వారు ఉంటే తమ వివరాలతో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహా మాట్లాడుతూ పదేళ్ల ప్రజానాట్యమండలి పోరాట ఫలితమే ఈ గుర్తింపు కార్డులు మంజూరు అని కేవలం గుర్తింపు కార్డులు ఇవ్వడంతో సరిపోదని కళాకారులకు ఆరోగ్య బీమా,బస్సుల్లో,రైళ్లలో రాయితీ,స్పోర్ట్స్ కోటాలో ఎలా ఐతే ఉద్యోగాలు కల్పిస్తారో అదేవిధంగా అర్హులైన వారికి కళారంగ కోటాను నిర్మించి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి కోశాధికారి నళిని,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి అధ్యక్షులు ప్రమీల, కార్యదర్శి వెంకటాచారి, సైదులు, అరుణ్,రామస్వామి,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు....

# కింగ్డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ బిషప్ క్రీస్తు రాజు





**కుత్బుల్లాపూర్ 17 జూన్ (ప్రజాజ్యోతి )**నియోజక వర్గం షాపూర్ నగర్ కింగ్డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అర్థాన్ థా డిసైబుల్ జగన్ గూడ అలియాబాద్ ఆశ్రమము లో 350 మంది అనాథలు మానసిక రోగులు కు 2 నెలలు కి సరిపోయే సరుకులు 60,000 వేల రూపాయల వరకు సరుకులు ఇవ్వడం జరిగింది ఆశ్రమ నిర్వాహకులు ఆరోగ్య మేరీ మాట్లాడుతూ కె సి ఎం సొసైటీ వారు ఇలాంటి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉంది అని సహాయం చేసిన కె సి యం ఎన్ జి ఓ సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు కు సొసైటీ సభ్యులు కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు, మాట్లాడుతూ కె సి యం ఎన్ జి ఓ సొసైటీ ఆధ్వర్యం లో ఇలా అనేకులకు ఆహారం అందించడం మా బాధ్యతా గా భావిస్తాము ప్రతి నెల వందలాది మంది కి సహాయం చేయడం దేవుడు ఇచ్చిన అవకాశం గా భావిస్తాము రానైవున రోజులో ఇంకా గొప్పగా సమాజం లో సహాయం అందచేయడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు ఆశ్రమము నిర్వాహకులు చేస్తున పరిచర్య నీ కొనియాడారు ఈ కార్యక్రమలో సహకరించిన సొసైటీ సభ్యులు కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు, కోశాధికారి శకుంతల, ఆంథోనీ ఫాథర్, ధనరాజ్ బ్రదర్, ప్రభాకర్ రెడ్డి . బ్రదర్, ఎనయా డేవిడ్, ప్రభాకర్,సువర్ణ, ఎస్తేర్, రాణి, స్వర్ణ, యేసుబాబు, అంజనీ, లిల్లీ,లక్ష్మి, పద్మ, సత్తిబాబు, నరేష్, దివ్య, కుమార్, ప్రకాశ్,జీవన, ప్రవీణ్, అరుణ్, ఉదయ్, అశోక్, గీత,మేరీప్రసన్న, స్నేహిత, నిత్య, రియన్, కె సి ఎం సొసైటీ సభ్యులు పాల్గొని కార్యక్రమం జయపరథం చేశారు

# ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజాప్రతినిధులకు వినతిపత్రం

. తోకట--హస్మత్‌పేట్ సరిహద్దు వివాదాస్పద భూమిని ప్రజా ప్రయోజనాలకే వినియోగించాలని ఎంఆర్‌పీఎస్ నాయకుల విజ్ఞప్తి



**బోయిన్ పల్లి, జూన్ 17.(ప్రజా జ్యోతి):** తిరుమలగిరి మండలం తోకట గ్రామ సర్వే నంబర్ 157/1, బాలానగర్ మండలం హస్మత్‌పేట్ గ్రామ సర్వే నంబర్ 57 మధ్య ఉన్న భూమిపై సరిహద్దు వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో, రెండు మండలాల రెవెన్యూ రికార్డుల్లోనూ అది ప్రభుత్వ భూమిగానే నమోదైందని ఎంఆర్‌పీఎస్ నాయకులు తెలిపారు. ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి కాపాడి, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేలా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ మేరకు బుధవారం కంటోన్మెంట్ బోర్డులో జరిగిన సమావేశంలో పాల్గొన్న కంటోన్మెంట్ సీఈవోకు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదాకు ఎంఆర్‌పీఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి పరిరక్షించి, ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు ఇటుక గోపి మాదిగ, ఇటుక శ్రీకిషన్ మాదిగ, ముందు మధుకర్, నర్సింహా, బాబేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల భవిష్యత్‌కు అంగన్‌వాడీలే పునాది

- కౌన్సిలర్ బక్కా రెడ్డి మాధవి యాదిరెడ్డి
- మల్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**చేవెళ్ల, జూన్ 17(ప్రజా జ్యోతి):** చిన్నారుల భవిష్యత్‌కు అంగన్‌వాడీ కేంద్రాలే పునాది అని మల్కాపూర్ 4వ వార్డు కౌన్సిలర్ బక్కా రెడ్డి మాధవి యాదిరెడ్డి అన్నారు. మల్కాపూర్ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ రేవతి ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా వారి ఆరోగ్యం, ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, బాలమణి, సహాయకులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి.




**శామీర్ పేట్, జూన్ 17,(ప్రజాజ్యోతి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రామలింగం ను జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు తూంకుంట జగదీశ్ గౌడ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ పాల్గొన్నారు. కీసర సర్కిల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతంగా సేవలు అందించాలని ఈ సందర్భంగా రామలింగం ను కోరారు.

# ఆదిభట్లలో నేడు విద్యుతుకు అంతరాయం...!

ప్రజలు సహకరించాలన్న ఏఈ జయన్న..

**ఇబ్రహీంపట్నం జూన్ 17 ప్రజాజ్యోతి:** ఆదిభట్ల సబ్ స్టేషన్ పరిధిలోని కాలనీలలో నేడు కరెంటు అంతరాయం కలగనున్నట్లు ఆదిభట్ల విద్యుత్ ఏఈ జయన్న తెలిపారు. టిజిఎస్పీడీసీఎల్ ఆదిభట్ల విద్యుత్ పరిధిలో, విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను నేడు తొలగించనున్న సందర్భంలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, సాయి కుటీర్ విల్లాస్, జనప్రియ అపార్ట్మెంట్, ఎస్ఎస్ జనిత్ అపార్ట్మెంట్, వసంత కార్పొరేషన్, సాయితేజ ఎలైట్ అపార్ట్మెంట్, సాయి తేజ అపార్ట్మెంట్ (కమర్షియల్), అగస్త్య కాలేజ్, ఐసిఐసిఐ బ్యాంక్, === అపార్ట్మెంట్, కేపిఎన్ సూపర్ మార్కెట్, పోలీస్ స్టేషన్, శ్రీశ్రీ ఏరోసిటీ, ఎలిగేంట్ ఇన్ఫ్రా, ఎస్సార్ కాలేజ్, శ్రీచైతన్య కాలేజ్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు టిజిఎస్పీడీసీఎల్ ఆదిభట్ల విద్యుత్ ఏఈ జయన్న తెలిపారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

కేశవరంలో కలెక్టర్ విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు క్రీడా సామాగ్రి పంపిణీ
డిప్యూటీ తహసీల్దార్ వి. బిక్షం




**శామీర్ పేట్, జూన్ 17,(ప్రజాజ్యోతి)**దవిద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలని మూడుచింతలపల్లి మండలం డిప్యూటీ తహసీల్దార్ వి. బిక్షం అన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మంగళవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులు క్రికెట్, వాలీబాల్ కిట్టు లు కావాలని కోరడంతో కలెక్టర్ విద్యార్థులకు ఇచ్చిన హామీ మేరకు బుధవారం మూడుచింతలపల్లి తహసీల్దార్ గులాం ఇద్రిస్ సూచనలతో నాయబ్ తాహసిల్దార్ వి. బిక్షం రెవెన్యూ సిబ్బందితో కలిసి కేశవరం జడ్పీ హైస్కూల్ ను సందర్శించి విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వి. బిక్షం మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణిస్తూ సామాజిక దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయని, స్నేహభావం పెంపొందుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. క్రీడలతో చదువులో ఏకాగ్రత పెరుగుతుందని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మతిన్, జీ పి ఓ లు శీల,మహేష్, కార్యాలయ సబార్డినేట్ సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ

బేగంపేటలో పర్యటించిన డీజీపీ సీవీ ఆనంద్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్



**బోయిన్ పల్లి, జూన్ 17.(ప్రజా జ్యోతి):** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బేగంపేటలోని వరద ముంపు ప్రాంతాలను తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆయా ప్రాంతాల్లో పర్యటించి, భవిష్యత్తులో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో వర్షాకాల సన్నద్ధతపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా పనిచేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్, హైడ్రా, విపత్తు నిర్వహణ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే 188 వరద ముంపు ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని నాలుగు పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని వరద ముంపు ప్రాంతాలపై సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# మున్సిపల్ కేంద్రంలో రేపు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



**శామీర్ పేట్, జూన్ 17,(ప్రజాజ్యోతి)** రేపు ఉదయం 9 గంటలకుమూడుచింతలపల్లి మున్సిపల్ చౌరస్తాలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరుగనున్నట్లు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ బుధవారం ఒక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కేంద్రంలోని చౌరస్తాలో రేపు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగతాయాన్నారు. ఈ కార్యక్రమానికి మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,యూత్ కాంగ్రెస్ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,మహిళా విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు, నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# రెడ్ సన్ కళాశాల విద్యార్థినులకు ఆర్టీఐపై అవగాహన

**మేడ్చల్, జూన్ 17 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ డివిజన్ లోని రెడ్సన్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సమాచార హక్కు చట్టం,మానవ హక్కులపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఫోరం ఫర్ ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు టి. రమేష్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సంస్థ జాతీయ చైర్మన్ డా. కొమ్మోజు రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా డా. కొమ్మోజు రమేష్



మాట్లాడుతూ, విద్యార్థులు మంచి విద్యతో పాటు సమాజానికి ఉపయోగపడే విలువలు, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ?సమాచార హక్కు, ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంలో ఆర్టిఐ -2005 చట్టం కీలక పాత్ర పోషిస్తోందని, యువత దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.రాజ్యాంగం ప్రతి మనిషికి సమానత్వం, గౌరవంతో జీవించే హక్కు కల్పించిందని, మహిళల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సందేశమైన "చదువుకోండి, సంఘటితమవండి, పోరాడండి" అనే మార్గాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ?రాష్ట్ర అధ్యక్షుడు టి. రమేష్ గుప్తా మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులతో పాటు సామాజిక బాధ్యతలను కూడా గుర్తెరగాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కే. స్వాతి, కే. సురేష్, విజయలక్ష్మి, లావణ్య, పి. నర్సింహులు, బి. గోపి, మల్లికార్జున స్వామి, కే. రాజ్యలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్ల పరిశీలనకు పరేడ్ గ్రౌండ్స్‌కు బీజేపీ నేతలు

జూన్ 20న జరిగే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సంబంధించి పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లను పరిశీలించనున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు బీజేపీ నాయకులు



**బోయిన్ పల్లి, జూన్ 17.(ప్రజా జ్యోతి)** :ఈ నెల 20వ తేదీ (శనివారం) సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం సాయంత్రం 5 గంటలకు పలువురు బీజేపీ నాయకులు పరిశీలించనున్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతం రావు, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్ రెడ్డి పాల్గొని ఏర్పాట్లను సమీక్షించనున్నారు.జూన్ 20న నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. భారీ సంఖ్యలో యోగా సాధకులు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో సౌకర్యాలు, వేదిక ఏర్పాట్లు, భద్రత, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించనున్నట్లు వెల్లడించారు.

# విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి

**సనత్‌నగర్,జూన్17(ప్రజాజ్యోతి)** : అవసరమైన విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి అందించిన సామాజిక సేవకుడు కె. సాయి ప్రకాష్. వివరాల్లోకి వెళితే కొత్త విద్యా సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని సనత్‌నగర్‌లోని రౌండ్ టేబుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని కె. సాయి ప్రకాష్ పంపిణీ చేశారు. పాఠశాలలో పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి కొరత ఉన్న విషయం తెలుసుకున్న ఆయన స్పందించి, అవసరమైన విద్యార్థులకు ఈ విద్యా



సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కృష్ణ శర్మ, విశ్వనాథ్, ప్రభాకర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# హెల్త్‌కేర్, డిజిటల్ హెల్త్, రీసెర్చ్ ఆధారిత ఆవిష్కరణలకు శ్రీకారం

**సోమాజిగూడ,జూన్17(ప్రజాజ్యోతి)** : పిఆర్ఐపి తమ 'ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇంక్యుబేషన్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసీ విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, స్టార్టప్ మెంటార్‌షిప్ మరియు ప్రాక్టికల్ వ్యాపార నిర్మాణ అనుభవాన్ని అనుసంధానం చేసేలా ఈ భవిష్యత్తు ఆధారిత ప్రోగ్రామ్‌ను



రూపొందించారన్నారు. ఈ కార్యక్రమం జూన్ నుండి ప్రారంభం కానుందని, ఇందులో పాల్గొనడానికి బీఫార్మసీ, ఎంఫార్మసీ, ఫార్మ్ డి విద్యార్థులందరికీ అవకాశం ఉంటుంది అని అన్నారు. ఫార్మసీ చదువుకునే విద్యార్థులను కేవలం సంప్రదాయ ఫార్మాస్యూటికల్ ఉద్యోగాలకే పరిమితం చేయకుండా, హెల్త్‌కేర్ టెక్నాలజీ, డిజిటల్ హెల్త్, రీసెర్చ్ ఆధారిత ఆవిష్కరణలు, వ్యాపార రంగాలలో వస్తున్న సరికొత్త అవకాశాల కోసం సిద్ధం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన మెంటార్‌షిప్ వ్యవస్థలో పుల్లా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ ఫ్యాకల్టీతో పాటు ఫార్మా రంగ నిపుణులు, హెల్త్‌కేర్ టెక్నాలజీ నిపుణులు, పేటెంట్ కన్సల్టెంట్లు మరియు స్టార్టప్ సలహాదారులు పాల్గొంటారని అని అన్నారు. వీరంతా విద్యార్థుల అకడమిక్ ఆలోచనలను పరిశ్రమలకు ఉపయోగపడే ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చడానికి సహాయం చేస్తారన్నారు. హైదరాబాద్ నగరం గ్లోబల్ ఫార్మాస్యూటికల్ హబ్‌గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్న తరుణంలో.. వేగంగా మారుతున్న ఈ మార్కెట్‌ను నడిపించేలా స్థానిక ప్రతిభను ఈ కార్యక్రమం సిద్ధం చేస్తోందన్నారు.

## చైతన్యపురిలో పోలీస్ అభ్యర్థుల మహా ధర్నా

**హైదరాబాద్ :** పోలీస్ నియామకాల్లో వయోపరిమితి పెంపుతో పాటు పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పోలీస్ అభ్యర్థుల జేఏసీ ఆధ్వర్యంలో చైతన్యపురిలో మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, 19/20 పే స్కేల్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కానిస్టేబుల్ పోస్టులకు 36 సంవత్సరాలు, ఎస్ఐ పోస్టులకు 38 సంవత్సరాల వయోపరిమితి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ ఉక్కుపాదం..!

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సాగిన ఇసుక దందా బట్టబయలు**

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ కొరడా ఝుళిపించింది. ఇందిరమ్మ ఇండ్లు, నేషనల్ హైవే పనుల పేరుతో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక రవాణాపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి మొత్తం 15 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ డి.ఎస్. చౌహన్, హైదరాబాద్ రూరల్ ఎస్పీ అశోక్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు యాలాల, తాండూర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి అడ్డుకున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న డ్రైవర్లు, కూలీలు ట్రాక్టర్లను అక్కడికక్కడే వదిలేసి పరారయ్యారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 9 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసిన అధికారులు, మిగిలిన వాహనాల యజమానులు, నిర్వాహకుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నేషనల్ హైవే పనుల పేరుతో కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని అధికారులు గుర్తించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. తాండూర్, యాలాల మండలాల్లో గత కొంతకాలంగా విస్తృతంగా కొనసాగుతున్న ఇసుక దందాపై విజిలెన్స్ శాఖ చేపట్టిన ఈ సడెన్ ఆపరేషన్తో ఇసుక మాఫియాలో కలకలం రేగింది. భవిష్యత్తులో కూడా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

**గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హనుమకొండ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగి ప్రభుత్వంపై తిరుగుబాటు అనివార్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. హనుమకొండ జిల్లా గుండ్లసింగారం భూపోరాట కేంద్రంలో నిర్మించిన "సురవరం సుధాకర్ రెడ్డి నగర్" సిపిఐ కార్యాలయాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు జీవో 58 ప్రకారం పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఇప్పటికీ సొంత ఇల్లు లేదని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా పేదల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో భూపోరాటాలు నిర్వహించి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని, పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లే తెలంగాణ విముక్తి సాధ్యమైందని, ప్రజా హక్కుల పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గుండ్లసింగారం కాలనీవాసులు ఎంతో దీక్ష, పట్టుదలతో కాలనీ నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కాలనీలో నివసిస్తున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేలా అధికారులతో, స్థానిక ఎమ్మెల్యేతో, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గుడిసెవాసుల హక్కుల సాధన కోసం సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాలనీలో విద్యుత్, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్.ఏ. స్టాలిన్, జిల్లా నాయకులు, కాలనీ ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, వందలాది మంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసన సభా పతి..రైతుల మీద కేసులు పెట్టి జైలుకు పంపుతారా?

డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ :** అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదు అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. హామీలను నెరవేర్చకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు అనంద్ అన్నారు. మర్పల్లి మండలం, తుమ్మలపల్లి గ్రామంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రోడ్డు పక్కన గ్రామంలో గుంతలు ప్రభుత్వం పూల్చడం లేదు, ప్రజలు శ్రమదానం చేసి పూడ్చుకుంటామంటే కేసులు పెడతామంటుండ్రని అన్నారు. రైతులు పొలాలకు కంతతోవను సాఫ్ చేసుకుంటే వాళ్లను జైలుకు పంపిస్తాం అంటుండు. యధా రాజా తథా ప్రజా అన్నట్టు.. రైతుల విషయంలో రేవంత్ రెడ్డి గారు ఏది చేస్తుందో స్పీకర్ గారు దాన్ని ఆచరిస్తున్నారు. తుమ్మలపల్లి లో బిఆర్ఎస్ సర్పంచి ఉన్నాడని కక్షగట్టి ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు.

## పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్.... వేలాది కళ్యాణాలు...

**హైదరాబాద్ :** అధిక జ్యేష్ఠ మాసం కారణంగా నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది. నిజ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభం కావడంతో, జులై 12వ తేదీ వరకు వరుసగా అత్యంత బలమైన సుముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఈ సుదీర్ఘ విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతీ రోజూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ముహూర్తాల సీజన్ జూన్ నెల రెండో సగం నుంచి ప్రారంభమై, జులై రెండో వారం వరకు నాన్-స్టాప్‌గా సాగనుంది. వేద పండితుల పంచాంగ గణనం ప్రకారం జూన్ నెలలో అత్యధికంగా ముహూర్తాలు అందుబాటులో ఉన్నాయి. జూన్ 16, 17, 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో వరుసగా కల్యాణ ఘడియలు ఉన్నాయి. అలాగే జులై నెల ప్రారంభంలోనూ మంచి రోజులు కుదిరాయి. జులై 1, 6, 7, 9, 10, 11 తేదీల్లో వివాహాలు నిశ్చయించుకోవడానికి, లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులుగా పండితులు నిర్ణయించారు.కేవలం పెళ్లిళ్లే కాదు.. గృహప్రవేశాలు, శంకుస్థాపనలకూ ఇదే మంచి సమయంఈ ముహూర్తాల సీజన్ కేవలం వివాహాలకే పరిమితం కావడం లేదు. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు చూస్తున్న వారికి నూతన గృహ ప్రవేశాలు చేయడానికి, కొత్త వ్యాపారాలు లేదా నూతన కట్టడాలకు శంకుస్థాపనలు నిర్వహించడానికి ఈ కాలం అత్యంత శ్రేష్ఠమైనదిగా భావిస్తున్నారు. అంతేకాకుండా, పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు, ప్రతిష్ఠాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఇదే కాలంలో భారీ ఎత్తున చేపట్టేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, మంగళకర వాతావరణం నెలకొంది.వరుస ముహూర్తాల నేపథ్యంలో మార్కెట్లలో వ్యాపారాలు ఒక్కసారిగా జోరందుకున్నాయి.

# విద్యుత్ సమస్య పరిష్కరించకపోతే సబ్‌స్టేషన్ ముట్టడి

బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి హెచ్చరిక

**చేవెళ్ల, జూన్ 17 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి అన్నారు. విద్యుత్ సరఫరాను మెరుగుపరచకపోతే విద్యుత్ శాఖ సబ్‌స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. వారం రోజుల క్రితం విద్యుత్ శాఖ ఏడీఈని కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేసినా ఇప్పటివరకు ఎలాంటి మార్పు కనిపించలేదని తెలిపారు. ప్రతిరోజూ గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో



ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేవెళ్ల న్యూస్ గ్రూప్‌లోనూ ప్రతిరోజూ పలువురు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారని, అయినా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే బీజేపీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలకు భారీగా తరలిన కార్యకర్తలు

ప్రజా సేవకుడు, పార్టీ సైనికుడిగా కూన శ్రీశైలం గౌడ్‌కు నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు

**కత్బుల్లాపూర్ జూన్ 17(ప్రజాజ్యోతి)** ప్రజానేత పార్టీ సైనికుడు ప్రజా సేవకుడు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ తరలివెళ్లిన జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన నికి



కార్యకర్తలు కదిలి వెళ్లారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ్ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలోనే జగదీర్ గుట్ట అభివృద్ధి చెందిందని రోడ్లు డ్రైనేజీ పాఠశాలలు త్రాగునీరు మౌలిక వసతులు కల్పించబడ్డాయని అన్నారు భవిష్యత్తులో జగద్గిరిగుట్టలో ఆర్టీసీ డిపో గురుకుల పాఠశాల జూనియర్ కాలేజీ ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణాలు ప్రజాపాలనలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ ఆధ్వర్యంలో జరుగుతాయని అన్నారు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పార్టీ సైనికుడని ప్రజా సేవకుడు అని నిరంతరం ప్రజల కోసమే పని చేసే నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అని అన్నారు కార్యకర్తలు కదిలి వెళ్లి జన్మదిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వరమ్మ దరిపెల్లి యాదగిరి మనోజ్ రామారావు పంతులుగారు తదితరులు పాల్గొన్నారు

# హయత్ నగర్ లో లిటిల్ క్యాంపర్స్ ప్రీ స్కూల్ ఘనంగా ప్రారంభం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్17(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ ప్రియదర్శిని కాలనీ, రోడ్ నెంబర్ 14లో నూతనంగా ఏర్పాటు చేసిన 'లిటిల్ క్యాంపర్స్ ప్రీ స్కూల్' రెండవ బ్రాంచ్ ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గొంగిడి



మనోహర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న గౌడ్, బిజెపి నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్ విచ్చేసి నూతన బ్రాంచ్ ను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు నాతి చంద్రశేఖర్, బందారపు లింగస్వామి, మధుకర్ రెడ్డిలు విచ్చేసిన అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఇలాంటి ప్రీ స్కూల్స్ పాత్ర ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అనంతరం పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రముఖులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విస్తృత శ్రేణి సేకరణను అందించడంలో అగ్రగామిగా మోటిసన్స్

**సోమాజిగూడ,జూన్17(ప్రజాజ్యోతి)** : మోటిసన్స్ జ్యువెలర్స్ బంగారం, వజ్రం, కుందన్ మరియు అనేక ఇతర విలువైన మరియు పాక్షిక విలువైన రాళ్లతో సహా విభిన్న రకాల ఆభరణాల అమ్మకంలో ప్రత్యేకత కలిగి ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అదనంగా, ఈ సంస్థ ముత్యాలు, వెండి, ప్లాటినం మరియు ఇతర లోహాలతో పాటు, బంగారం మరియు వెండి నాణేలు, పాత్రలు మరియు ఇతర కళాఖండాలు వంటి అనేక రకాల ఇతర ఉత్పత్తులను కూడా అందిస్తుందన్నారు. పురాతన ముగింపు గల, ముత్యాలు, కుందన్ మరియు వజ్రాల ఆభరణాలతో కూడిన విస్తృత శ్రేణి సేకరణను అందించడంలో ఈ సంస్థ గర్విస్తుంది. మోటిసన్స్ జ్యువెలర్స్ యొక్క ముఖ్య బలం దాని నైపుణ్యం గల ఆభరణాల డిజైనర్లు సృష్టించిన డిజైన్ల వైవిధ్యంలో ఉంది. వీరు తాజా వినియోగదారుల అభిరుచులు మరియు ప్రాధాన్యతలకు అనుగుణంగా నిరంతరం ప్రత్యేకమైన మరియు విశిష్టమైన డిజైన్లను అభివృద్ధి చేస్తారు. మోటిసన్స్ జ్యువెలర్స్ యొక్క విస్తృతమైన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో 300,000 కంటే ఎక్కువ డిజైన్లు ఉన్నాయి, ఇవి అనేక రకాల ధరలను కవర్ చేస్తాయి. ఈ సంస్థ అందించే ఉత్పత్తులు వివాహాలు, వ్యక్తిగత మైలురాళ్లు, ఫ్యాషన్ ఈవెంట్‌లు, పండుగలు మరియు రోజువారీ దుస్తులతో సహా వివిధ సందర్భాలకు, అలాగే పిల్లలు మరియు పురుషుల కోసం ప్రత్యేక సేకరణలకు అనుగుణంగా ఉంటాయని తెలిపారు.